LGTV

RNI NO: APBIL/2013/50718 www.localguidenews.com

# లోకల్ గైడ్

తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | జాతీయ దినపత్రిక

LOCAL NEWS - GLOBAL FOCUS

బుధవారం,02 జూలై, 2025 | సంపుటి 12, సంచిక 235 | పేజీలు -12 | వెల రూ.2/-

లోకల్ గైడ్

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## వల్లభనేని వంశీకి భారీ ఊరట...

### వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్




అమరావతి: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఒకేరోజు ఊరట, ఉత్కంఠ ఎదురయ్యాయి. తనపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైందని భావిస్తున్న తరుణంలోనే, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

### ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత




గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నారా లోకేశ్




## పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి

- పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- రెండు పార్టీలు అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపణ

## నేను సౌమ్యుడిని కాదు

### తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు ఏం చెప్పారంటే?

- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఏకగ్రీవ ఎన్నిక
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని ప్రకటన
- తాను సౌమ్యుడిని కాదని, ప్రజా పోరాటాల్లో 14 సార్లు జైలుకు వెళ్లానని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోందని తీవ్ర విమర్శ




హైదరాబాద్: తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో

## పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి..

### కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం: సీఎం రేవంత్‌రెడ్డి

- ఫ్యాక్టరీని గతంలో ఎప్పుడు తనిఖీ చేశారని అధికారులకు ప్రశ్న
- ప్రమాదానికి కారణంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- సీఎంతో పాటు మంత్రులు వివేక్, శ్రీధర్ బాబు, రాజనర్సింహ, పొంగులేటి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారని అధికారులు ధృవీకరించారు. ఇంకా శిథిలాల కింద మరో 27 మంది ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. హాస్పిటల్‌లో చికిత్స పోందుతున్న వారిలో 11 మందికి విషమంగా ఉందని సమాచారం. సీఎం రేవంత్ ఘటన జరిగినప్పటి నుంచి అక్కడ జరుగుతున్న సహాయ చర్యల గురించి ఆరా తీస్తూనే ఉంటున్నారు. ఇప్పుడు ఘటనా స్థలాన్ని పరిశీలించగా.. మరికొద్దిసేపట్లో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించనున్నారు. అలాగే వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకోనున్నారు. కాగా ప్రమాద స్థలాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఉన్నారు. సీఎం అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రమాద ఘటనపై విచారణను మరింత వేగవంతం చేయాలని, ప్రత్యేక కమిటీని నియమించి తక్షణ నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై క్లారిటీ అవసరమని, ఊహాజనిత సమాధానాలు వద్దని అధికారులను గట్టిగా హెచ్చరించారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో బాయిలర్ల పనితీరు ఎలా ఉందో.. అవసరమైన తనిఖీలు జరిగాయా అనే అంశాలపై ప్రశ్నలు వేశారు.

## బీఎంసీ ఎన్నికల వేళ.. ఒంటరి పోరుకు కాంగ్రెస్‌పై పెరుగుతున్న ఒత్తిడి

- మహా వికాస్ అఘాడీతో పొత్తు వద్దంటూ అధిష్ఠానానికి తేల్చి చెప్పిన నేతలు
- మైనారిటీ ఓట్లు ఉద్ధవ్ సేనకు వెళ్తున్నాయని ఆందోళన
- గత అసెంబ్లీ, బీఎంసీ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్‌లో పెరిగిన కలవరం




ఢిల్లీ: బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అధికార కూటమి మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో విభేదాలు బయటపడ్డాయి. బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని, మిత్రపక్షాలైన శివసేన (ఉద్ధవ్ వర్గం), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం)తో పొత్తు వద్దని మహారాష్ట్ర కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు.




## పాశమైలారం ఘోర ప్రమాదం... సుమోటోగా స్వీకరించిన హ్యూమన్ రైట్స్ కమిషన్

సిగాచి ప్రమాదంపై హెచ్ఆర్సీ సుమోటో జులై 30లోగా నివేదికకు ఆదేశం

## సింగయ్య మృతి కేసు.. జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట




- రెండు వారాల పాటు తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే
- కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన జగన్
- సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్
- జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు




"యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది

లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం

పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ

# ఆ రోజు నుంచి మహిళలకు ఉచిత బస్సు

- తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం
- ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శ
- సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ
- ప్రజావేదికలో దివ్యాంగుల... వాయించి అందరినీ ఉత్సాహపరిచిన చంద్రబాబు




అమరావతి: ప్రతి నెలా ఒకటో తేదీన గ్రామాల్లోపండుగవాతావరణం నెలకొంటుందంటే, దానికి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా మలకపల్లిలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక'లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు, లబ్ధిదారులకు పింఛన్లు సక్రమంగా అందని దుస్థితి ఉండేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 'పేదల సేవలో' అనే కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందని తెలిపారు. కేవలం పింఛన్ల కోసమే ప్రభుత్వం ప్రతినెలా రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. "రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకుంటాం. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్.. సీఎం సీటు చేజారనుందా?




- సీఎంను మార్చాల్సిందేనని డీకే శివకుమార్ వర్గం పట్టు
- 100 మంది ఎమ్మెల్యేలు మాతోనే ఉన్నారని వెల్లడి
- నాయకత్వ మార్పు తప్పదంటూ పార్టీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు
- అసమ్మతిని చల్లార్చేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం




## ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు

- ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు
- ప్రజా సమస్యలపై గళాన్ని బలంగా వినిపించాలని ఆకాంక్షించిన నేతలు

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్



మొదటి పేజి తరువాయి

కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్స్‌ను ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

## వల్లభనేని వంశీకి భారీ ఊరట...



మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టనుండటంతో వంశీ భవితవ్యం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో నమోదైన నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి ఈరోజు నూజివీడు కోర్టు వంశీకి బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని, వారానికి రెండుసార్లు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని న్యాయస్థానం షరతులు విధించింది. ఈ కేసుతో కలిపి తనపై నమోదైన మొత్తం 10 కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించినట్లయింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదల కావడం లాంఛనమే అని అంతా భావించారు. అయితే, వంశీకి లభించిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై రేపు విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఒకవైపు కింది కోర్టుల్లో అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించినప్పటికీ, మరోవైపు సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ విచారణకు రానుండటంతో ఆయన విడుదల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రేపటి విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలపైనే వంశీ విడుదల ఆధారపడి ఉంది. గత ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆరోపణలతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా మరికొన్ని కేసులు నమోదయ్యాయి. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, కోలుకున్న తర్వాత తిరిగి జైలుకే తరలించారు. అప్పటి నుంచి ఆయన బెయిల్ కోసం ప్రయత్నిస్తూ రాగా, తాజాగా అన్ని కేసుల్లోనూ ఊరట లభించింది. అయితే, సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ రూపంలో మరో న్యాయపోరాటం ఆయన ముందు నిలిచింది.

## పట్టాభిరామ్ గారి మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది



అమరావతి: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మెజీషియన్, హిప్నాటిస్టు, రచయిత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా ఆయన తెలుగు ప్రజలకు సుపరిచితులు. ఆయన మరణ వార్తతో వ్యక్తిత్వ వికాస రంగంలో విషాదం నెలకొంది. పట్టాభిరామ్ మరణం పట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. "ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ గారి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా రచయితగానూ విశేష కీర్తిని గడించారు. తెలుగుతో పాటు ఇంగ్లీష్, కన్నడ, తమిళ భాషల్లోనూ ఆయన అనేక పుస్తకాలు రచించారు. ఒత్తిడిని జయించడం, ఆత్మవిశ్వాసం, మానవ సంబంధాలు వంటి అంశాలపై భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి పలు దేశాల్లో వేలాది వర్క్‌షాపులు నిర్వహించి లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. హిప్నోసిస్‌పై ఆయన చేసిన కృషికి గాను ఫ్లోరిడా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన ఆయన, సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), రాష్ట్ర పోలీసు అకాడమీ, షార్ శ్రీహరికోట, డీఆర్‌డీఎల్, భారత్ డైనమిక్స్, ఎన్ఐఆర్‌డీ సహా అనేక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆయన గౌరవ సలహాదారుగా సేవలు అందించారు. ఆయన మృతి వ్యక్తిత్వ వికాస రంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్: కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమీ చేయడం లేదని కొందరు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిజాన్ని విమర్శకులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం తామేనని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## పాశమైలారం ఘోర ప్రమాదం... సుమోటోగా స్వీకరించిన హ్యూమన్ రైట్స్ కమిషన్

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ దుర్ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సీ) సుమోటోగా కేసు నమోదు చేయగా, మరోవైపు జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు (ఎన్‌హెచ్ఆర్‌సీ) సైతం ఫిర్యాదులు అందాయి. బాధితులకు న్యాయం చేయాలని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రమాద ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, దీనిని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, జులై 30వ తేదీలోగా నివేదిక సమర్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఈ ఘటనపై రామారావు అనే వ్యక్తి జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. సిగాచి పరిశ్రమ డైరెక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కమిషన్‌ను కోరారు. దీంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తెలంగాణలోని అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే ఘటనపై న్యాయవాది కుమారస్వామి సైతం రాష్ట్ర హెచ్ఆర్‌సీకి మరో ఫిర్యాదు చేశారు. పరిశ్రమలో పాత యంత్రాలను వినియోగించడం, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడమే ప్రమాదానికి ప్రధాన కారణాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిగాచి కెమికల్ పరిశ్రమ యాజమాన్యంపైనా, సంబంధిత అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఫ్యాక్టరీలకు ముందుజాగ్రత్త చర్యలపై ఆదేశాలు ఇవ్వాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ వరుస ఫిర్యాదులు, హెచ్ఆర్‌సీ స్పందనతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నేను సౌమ్యుడిని కాదు : తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు ఏం చెప్పారంటే?

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి" అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.




నేను సౌమ్యుడిని కాదు.. పోరాటయోధుడిని

కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు. "నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను" అని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు సూచించారు.

పార్టీలో అందరూ సమానమే

ప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు. తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. "మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి" అని ఆయన కోరారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పాశమైలారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజి తరువాయి

ప్రమాద సమయంలో పరిశ్రమలో బాయిలర్ల పనితీరు ఎలా ఉందో.. అవసరమైన తనిఖీలు జరిగాయా అనే అంశాలపై ప్రశ్నలు వేశారు. అంతే కాకుండా ఇలాంటి విషాద సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరణించిన కార్మికులకు ఇన్సూరెన్స్ ఉందా అనే విషయంపై విచారణ జరిపించాలని అధికారులను సూచించారు.

కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే తెలంగాణకు మరణశాసనం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ జలాల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులను కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో



సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తిచేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోంది. ఉమ్మడి ఏపీలో రూ.38వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల చేపట్టారు. దాన్ని పక్కనపెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతలు చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి రూ. లక్షల కోట్లతో నిర్మించారు. అంత ఖర్చు చేసి 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్ మాట్లాడారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారు?ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయి? మిగులు జలాలతోనే బనకచర్ల నిర్మిస్తున్నామని ఏపీ చెప్తోంది.

జగన్ దిగిపోగానే సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు

కేసీఆర్ మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించేందుకు జగన్ ప్రయత్నించారు. జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడలేదు. జగన్ దిగిపోయి.. చంద్రబాబు సీఎం కాగానే జలాల సెంటిమెంట్‌తో కేసీఆర్ రెచ్చగొడుతున్నారు. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న భారాసను బతికించాలని భాజపా నేతలు చూస్తున్నారు.

బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం తిప్పి పంపడం తాత్కాలికమే. ఈ ప్రాజెక్టును కేంద్రం పూర్తిగా తిరస్కరించలేదు. పునఃపరిశీలన తర్వాతైనా ఈ ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. 11 ఏళ్లుగా తెలంగాణను కేంద్రంలోని భాజపా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న భాజపాపై పోరాటం ఉద్ధృతం చేయాలి"అని సీఎం రేవంత్ అన్నారు.

## బీఎంసీ ఎన్నికల వేళ.. ఒంటరి పోరుకు కాంగ్రెస్‌పై పెరుగుతున్న ఒత్తిడి

మొదటి పేజి తరువాయి

మహారాష్ట్ర కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు. ఈ మేరకు తమ అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానం ముందు ఉంచారు. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్ అధిష్ఠానం మహారాష్ట్ర నేతలతో ఓ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేశ్ చెన్నితాల, రాజ్యసభ సభ్యుడు ముకుల్ వాస్నిక్, మాజీ పీసీసీ అధ్యక్షుడు నానా పటోలే వంటి ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు బీఎంసీ ఎన్నికల వ్యూహంపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంవీఏ కూటమిగా బరిలోకి దిగితే ముంబై నగరంలో కాంగ్రెస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అధిష్ఠానానికి వివరించారు. కూటమి పొత్తుల వల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతోందని నేతలు విశ్లేషించారు. ముఖ్యంగా, కాంగ్రెస్‌కు అండగా ఉండే మైనారిటీ ఓట్లు క్రమంగా ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన వైపు మళ్లుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో, హిందుత్వ భావజాలం ఉన్న ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతివ్వడం లేదని, దీంతో పార్టీ రెండు వైపులా నష్టపోతోందని వారు పేర్కొన్నారు. అత్యంత సంపన్నమైన బీఎంసీలో పట్టు కోల్పోతే భవిష్యత్తులో పార్టీ కోలుకోవడం కష్టమని వారు అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ఫలితాలు కూడా కాంగ్రెస్ నేతల ఆందోళనకు బలం చేకూరుస్తున్నాయి. 2017 బీఎంసీ ఎన్నికల్లో మొత్తం 227 స్థానాలకు గాను కాంగ్రెస్ కేవలం 31 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అంతకుముందు 2012లో 56, 2007లో 75 స్థానాలు దక్కించుకున్న పార్టీ, క్రమంగా తన బలాన్ని కోల్పోతూ వస్తోంది. అంతేకాకుండా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవీఏ కూటమి ఘోరంగా విఫలమైంది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఎంవీఏ కేవలం 46 సీట్లకే పరిమితం కాగా, అందులో కాంగ్రెస్ గెలిచింది కేవలం 16 స్థానాలే. అయితే, కాంగ్రెస్ అధిష్ఠానం ఈ క్లిష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం రాకపోవచ్చని తెలుస్తోంది. ఎందుకంటే, శివసేన (ఉద్ధవ్ వర్గం) కూడా బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఒంటరి పోరుకు సిద్ధమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బీఎంసీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో గానీ, వచ్చే ఏడాది ఆరంభంలో గానీ జరగనున్నాయి.

## సింగయ్య మృతి కేసు.. జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. మరోవైపు, ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

అసలేం జరిగిందంటే?

ఇటీవల పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటించినప్పుడు ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. మొదట కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టిందని వార్తలు వచ్చినా, కొద్ది రోజుల తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే ఆయన పడినట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా పోలీసులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని జగన్ హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది.

## రాజకీయంగా ఎన్ని ఇబ్బందులొచ్చినా రాజీ పడలేదు

గుంటూరు: ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం అనేది రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, అందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని యువ విభాగాన్ని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువ విభాగ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "యూత్ వింగ్ అనేది పార్టీలో క్రియాశీలకమైంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. వాళ్లందరిచేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసే పోటీచేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు. ఎన్నికష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ప్రజలకు అందుబాటులో ఉండడం అనేది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే.. మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్నవారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి.

**పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ:** మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీచేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకురావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి, ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి అని వైఎస్ జగన్ సూచించారు. ఈ భేటీలో యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు హాజరయ్యారు.

## ఆ రోజు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మొదటి పేజి తరువాయి




ఆ మాట నిలబెట్టుకుంటాం. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది" అని చంద్రబాబు ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, ఆ ఫలాలను పేదలకు పంచుతామని పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. 'తల్లికి వందనం' పథకం కోసం ఇప్పటికే రూ.10,000 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం, స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేదికపై ముఖ్యమంత్రి డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్.. సీఎం సీటు చేజారనుందా?



ఢిల్లీ: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పీఠంపై నెలకొన్న వివాదం రోజురోజుకూ ముదురుతోంది. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యను తప్పించి డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు సీఎం మార్పును కోరుకుంటున్నారని, డీకే శివకుమార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. పార్టీ సీనియర్ నేత రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్బాల్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ, "పార్టీ బలోపేతానికి డీకే శివకుమార్ అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయనకు సీఎం అయ్యే అర్హత ఉంది. వంద మందికి పైగా ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు నాయకత్వ మార్పు జరగకపోతే 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడం కష్టం" అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సుర్జేవాలా దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అయితే, ఈ ఆరోపణలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా ఖండించారు. మైసూరులో డీకే శివకుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వం ఐదేళ్లపాటు 'బండ'లా పటిష్ఠంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధరామయ్యను ఆయన మద్దతుదారులు 'బండ' అని పిలుచుకుంటారు. శివకుమార్‌తో తన సంబంధాలు సజావుగా ఉన్నాయని చెప్పడానికి ఆయన చేయి పట్టుకుని ఐక్యతను ప్రదర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ అధిష్ఠానం పంపిన సుర్జేవాలా సైతం నాయకత్వ మార్పు వార్తలను కొట్టిపారేశారు. తన పర్యటన కేవలం పార్టీ సంస్థాగత అంశాలపై సమీక్షకేనని, సీఎం మార్పు వార్తలు కేవలం కల్పన మాత్రమేనని అన్నారు. 2023 ఎన్నికల విజయం తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, అధిష్ఠానం జోక్యంతో శివకుమార్ డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించిన విషయం తెలిసిందే.

## ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు




అమరావతి: ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనకు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నూతన బాధ్యతల్లో రాణించాలని కోరుకుంటున్నాను. కూటమిలోని మూడు పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడదాం' అని ఆయన పేర్కొన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం యొక్క ప్రాధాన్యతను ఆయన తన సందేశంలో స్పష్టం చేశారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌తో పాటు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇరువురు నేతలు గతంలో శాసనమండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై తమ గళాన్ని బలంగా వినిపించారని లోకేశ్ గుర్తుచేశారు. వారి అనుభవంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇరువురు నేతలకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారని, ఎమ్మెల్సీగా యువత, నిరుద్యోగుల సమస్యలను సభలో ప్రస్తావించారని అన్నారు. జాతీయవాద దృక్పథం కలిగిన మాధవ్, రాష్ట్రంలో కూటమి స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తారని తాను ఆశిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. అదేవిధంగా, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావుకు కూడా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఆయన క్రియాశీల పాత్ర పోషించారని, ఎమ్మెల్సీగా ప్రజా గళాన్ని వినిపించారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అవసరమైన సేవ చేస్తేనే చక్కని గుర్తింపు -
# లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: సమాజంలో ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారి అవసరాలు తీర్చడమే లక్షంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల వ్యయం తో జ్ఞానసరస్వతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆలయం శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై ఉండడం, ఆలయానికి అనుబంధం గా అనాధ బాలురను చేరదీసి వారిని సంరక్షిస్తున్న బాల కల్యాణ ఆశ్రమం ఉండడం, కమిటీ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమమునకు చేయూతగా నీటి అవసరం గుర్తించి కమిటీ సభ్యుల కోరిక మేరకు క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షులందరి సహాయంతో లక్షరూపాయలు ప్రోగుచేసి ఈ శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు రాధారెడ్డి పదవీ కాలం ఈరోజు అనగా జూన్ 30వ తేది తో అయిపోవడం, అధ్యక్షులు గా చివరి రోజును లక్ష్య రూపాయల వ్యయం తో ఒక పెర్మనెంట్ ప్రాజెక్ట్ తో ముగింపు చేయడం అభినందనీయమని రాధా రెడ్డి ని అభినందించారు. ఈ కార్యమానికి ఆర్థికంగా సహకరించిన దాతలను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అందరికీ ఉపయోగ పడే చక్కని సేవా కార్యక్రమానికి నాయకత్వంవహించి సభ్యులతో డబ్బులు సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆలయ నిర్వాహకులు క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో అధ్యక్షులు రాధా రెడ్డి తో పాటు కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, వాస రాఘవేందర్, రామ చంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి శైలజ, లక్ష్మి, రజని, స్వరూప, భాగ్యలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆకారపు విశ్వనాధం, దొడ్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

# బడా సంస్థలతో స్వర్ణకారుల పొట్ట కొట్టొద్దు - స్వర్ణకారసంఘం




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: బడా సంస్థలకు గ్రామీణ ప్రాంతాలలో సైతం అనుమతులు ఇచ్చి స్వర్ణకారుల పొట్టలు కొట్టవద్దని స్వర్ణకార సహకార సంఘం సభ్యులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మలబార్ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కులవృత్తులపై ఆధారపడే మమ్మల్ని ఇలాంటి బడ కార్పొరేట్ సంస్థలు వచ్చి చాలామంది స్వర్ణకారులు జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇట్టి కార్పొరేట్ సంస్థను మూసివేయాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు రవీంద్రాచారి, నాగర్ కర్నూల్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు ప్రతాప్ చారి, ప్రధాన కార్యదర్శి బోమ్మోజు రాజు చారి, ఉపాధ్యక్షులు కొన్నాల శ్రీనివాసాచారి, దొంతోజు శేఖర్ ఆచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరోజు వేణు చారి, అశోక్ ఆచారి, వరప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా సభలు
## , ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డి.జానకి




మహబూబ్ నగర్ జులై 1(లోకల్ గైడ్):పాలమూరు జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జూలై 1 నుండి 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం మీడియాకు తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు

## భగవంతుడు జన్మనిస్తే పునర్జన్మనిచ్చేది వైద్యుడు... ప్రాణం కాపాడే పోరాట యోధులను
### సన్మానించుకోవడం గొప్పవరం... మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్....



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) భగవంతుడు జన్మనిస్తే ఆపద, ప్రాణాపాయ సమయంలో పునర్జన్మనిచ్చేది వైద్యుడిని మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం పేర్కొంది... వైద్యులు అందిస్తున్న నిస్వార్థ అంకిత భావానికి ప్రతి ప్రాణం కాపాడేందుకు పోరాడే యోధులను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఆవీన్ సనార్ వాస్కులర్ సర్జన్ ను, మరియు సీనియర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జాజును మెడికవర్ హాస్పిటల్స్




డాక్టర్ యజ్ఞ డి ఎం ఎస్ మరియు మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వైద్యులు వైద్య సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకోని డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. భగవంతుడు మనిషికి జన్మనిస్తే ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో నిస్వార్థంగా అంకితభావంగా ప్రతి ప్రాణం కాపాడేందుకు కత్తి చేతులు పట్టుకుని ప్రాణాలు కాపాడేందుకు పోరాటి యోధులు వైద్యులు అని కొనియాడారు... అది కేవలం ఆపరేషన్ కాదు భగవంతుడు ప్రాణాన్ని కాపాడేందుకు మరో అవకాశం వైద్యులకు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు.. వైద్యుల్ల త్యాగం కృషి వెలకట్టలేనిదని వారు చెప్పారు.. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ తరపున ప్రతి వైద్యునికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, డాక్టర్ యజ్ఞ డిఎంఎస్ , సెంటర్ హెడ్ స్వామి, మెడికల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు...

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..
## జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి.




కేసముద్రం మున్సిపాలిటీ (లోకల్ గైడ్): మంగళవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం పెయింటింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు గుడేల్లి రాజు ,జెల్లంపల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతు, కార్మిక హక్కులను కాలరాస్తూ ,కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, బడా కార్పొరేట్లకు అనుగుణంగా మార్చే విధంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికులకు అన్యాయం చేసే విధంగా ముందుకు సాగుతుందని అన్నారు. కార్మికుల వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 9వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెల్లంపల్లి శ్రీను, పట్ల సురేష్ , గుండె రామ్ చందర్, జెల్లంపల్లి బిక్షపతి, జెల్లంపల్లి నాగరాజు, గుండె యాకన్న ,మంద మహేష్, మంద ప్రవీణ్, ఎండి యూసఫ్ ఖాన్, జెల్లంపల్లి చోటు ,సౌరపు మణికంఠ , తేళ్ల ఆనంద్, మేడి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ పక్కన్న ఉన్న చిరు వ్యాపారులకులిప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు
### చూపించిలిఆ తర్వాతనే వారిని అక్కడి నుండి ఖాళీ చేయించాలి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం పక్కన్న అనేక సంవత్సరాల నుండి చిరు వ్యాపారులు అక్కడే జీవనోపాధి వెల్లదిస్తున్నారని, వారిని ఇప్పటికి ఇప్పుడు ఖాళీ చేసి వెళ్ళమని అంటే ఎలా వెళ్తారని బిఎస్పీ రాష్ట్ర మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ పక్కన్న రొట్టెలు కొట్టుకునే వాళ్ళు, టీ షాప్ వాళ్ళు, పాన్ షాప్ వాళు ్ళ, చిరుతిళ్ళ వ్యాపారులు ఇలా రకరకాల చిరు వ్యాపారులు ఉన్నారని తెలిపారు. ఆ చిరు వ్యాపారులను నూతన రోడ్డు నిర్మాణం పేరుతో వారికున్న కట్టెల కుటీరాలను మున్సిపల్ సిబ్బంది తొలగించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన రోడ్డు నిర్మాణాన్ని చిరు వ్యాపారులు అడ్డుకోరని, అట్లాగే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపించాలని కోరారు. ఈ చిరు వ్యాపారులు ప్రతిరోజూ 70/-రూలు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీకి తై బజార్ కూడా కడుతున్నారని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపకుండా ప్రభుత్వం చిరుప్యారులపై నిర్లక్ష్యం వహిస్తే, మున్సిపల్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ కమిటీ నాయకులు రాంచందర్, నాగరాజు, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, 20 మంది చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా -డాక్టర్ శ్రీధర్ రెడ్డిని సన్మానించిన..రామస్వామి యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జులై 14 తారీకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి లో ఘనంగా రామస్వామి యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించారు. చందానగర్ స్మిత దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి సేవా సత్పరతను గుర్తించి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని, ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజల కోసం కృషి మరింత కొనసాగించాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి యాదవ్ తో పాటు డాక్టర్ రవి అంద్రస్, డాక్టర్ రాజేష్ రెడ్డి, కెప్టెన్ రవీంద్ర కుమార్, యూనివర్శిట్ వైస్ చాన్సలర్ బిజే రాధ, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రాతయాత్ర లో పాల్గొన్న..కృష్ణ మూర్తి చారి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఎంఐజి శ్రీ సీతారాముల వారి దేవాలయంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి, ప్రభాకర్ చారి, నారాయణ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..ఆ జగన్నాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెల్లాపూర్ లో ఇస్కాన్, తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి తో పాటు హృషికేష్, దామోదరం, భక్తులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువును పరిశీలించిన -కుక్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..బండి రమేష్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లి లో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్ జాగింగ్ ట్రాక్ గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు నాళాలు ఎఫ్టిఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లోనియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సిసెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి -కార్పొరేటర్ రాగం..నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో సీహెచ్.భార్గవికి పీహెచ్డీ




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పార్కిన్సన్స్ డ్రగ్ డెలివరీలో సంచలనాత్మక పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని చెక్కిళ్ల భార్గవిని డాక్టరేట్ వరించింది. నాసిక లోపల పంపిణీ కోసం సూక్ష్మవాహకాల మోతాదు సూత్రీకరణ, మూల్యాంకనంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రఘువీర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో కీలకమైన సవాలును డాక్టర్ భార్గవి పరిశోధన పరిష్కరిస్తుందని తెలిపారు. రక్త-మెదడు అవరోధం (బీబీబీ) అంతటా ప్రభావవంతమైన ఔషధ పంపిణీ, డోపమైన్ అగోనిస్ట్ అయిన పిరిబెడిల్ యొక్క ఇంట్రానాసల్ డెలివరీ కోసం నానోస్ట్రక్చర్డ్ లిపిడ్ క్యారియర్లను (ఎన్ఎల్సీ) అభివృద్ధి చేయడం ద్వారా ఆమె అధ్యయనం మెరుగైన ఔషధ ద్రావణీయత, పారగమ్యత, చికిత్సా సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. అధునాతన క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) పద్ధతులను ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన నూతన నానోసస్పెన్షన్, అండ్ సాలిడ్ లిపిడ్ నానో పార్టికల్స్ మెరుగైన మ్యూకోఅథెషన్, స్థిరత్వాన్ని చూపించడంతో పాటు సాంప్రదాయ పద్ధతులకు ఆశాజనకమైన నాన్-ఇన్వాసివ్ ప్రత్యామ్నాయాన్ని అందించినట్టు తెలిపారు.అధిక ఎన్ క్యాప్సులేషన్ సామర్థ్యం, నియంత్రిత విడుదల ద్వారా వర్గీకరించిన ఆమె సూత్రీకరణలు స్థిరమైన రక్తసాంద్రత, తగ్గిన దైహిక దుష్ప్రభావాలతో ఇన్ విట్రో, ఎక్స్ వివో ఫలితాలను కూడా సాధించాయన్నారు. ఇది క్లినికల్ అప్లికేషన్ కు ఉపకరిస్తుందని తెలియజేశారు. డాక్టర్ భార్గవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి డాక్టర్ భార్గవి అంకితభావం, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రతిబింబించడ మే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఆరోగ్య సంరక్షణలో పరివర్తన పరిశోధన, ఆవిష్కరణలకు గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

## భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా ముందుకు సాగాలి
### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల, లోకల్ గైడ్ :నీతి ఆయోగ్ ర్యాంకింగ్లో దేశవ్యాప్తంగా టాప్%-%5లో స్థానం స్థానం దక్కించుకున్న గట్టు బ్లాక్లో కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా పెట్టుకుని మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ విడుదల చేసిన 2024%-%25 క్యూ4 డెల్టా ర్యాంకింగ్లో గట్టు బ్లాక్ దేశంలో 5వ స్థానం, జోన్%-%3లో 2వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ విజయానికి గుర్తింపుగా గట్టు బ్లాక్కు నితి ఆయోగ్ నుంచి రూ.1 కోటి పురస్కారం దక్కిందని తెలిపారు. ఈ విజయం సాధించినందుకు గట్టు మండలంలోని అధికారులు, విభాగా ధిపతులు, ఫ్రంట్ లైన్ సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో 100శాతం కేపీఐ లక్ష్య సాధన కోసం ఇదే అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖ కు సహకరిస్తున్న ఎస్ బీఐ సంజీవని, భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఐదు కీలక రంగాలలో ఉన్న 39 పనితీరు సూచికలను సమర్థంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం గట్టు బ్లాక్ కంపోజిట్ స్కోర్ 69.43గా ఉండగా,దీన్ని మరింత మెరుగుపరచి 100 శాతం లక్ష్య సాధనవైపు ముందుకు సాగేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డిపిఒ నాగేంద్రం, జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఎంపిడిఒ చెన్నయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి అంతిమయాత్ర లో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి






మిడ్జిల్ జులై 1(లోకల్ గైడ్): మిడ్జిల్ మండలం గ్రామ మాజీ సర్పంచ్ రాధికా భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి సోమవారం ఉదయం ఆకస్మికంగా మరణించారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మంగళ వారం మిడ్జిల్ మండలానికి చేరుకుని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వేంకట్ రెడ్డి అంతిమయాత్ర లో చివరి వరకు పాల్గొన్నారు, అనంతరం మన్యం వేంకట్ రెడ్డి పొలం దగ్గర జరిగిన అంత్యక్రియలలో పార్థివ దేహాన్ని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి సందర్శించినివాళులర్పించారు,ఈ సందర్భంగా మిడ్జిల్ మండల సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వేంకట్ రెడ్డి అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,వారి మరణం మిడ్జిల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నియామకం బ్రాహ్మణ జాతికి గర్వకారణం .

. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.:ప్రముఖ న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ తన విద్యార్థి దశ నుండి ఆర్ఎస్ఎస్,ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా ఉస్మానియా యూనివర్సిటీలో రాడికల్స్ చేతుల్లో చెయ్యి కాలు విరిగేట్టుగా కొట్టి హత్య చేయాలని ప్రయత్నించిన సంఘటనలు అదృష్టవశాత్తు మృత్యువు నుంచి బయటపడి కాలు చేయి విరిగిరెండు మాసాలు మంచానికే పరిమితమైన నారపరాజు రామచంద్రరావు. వారి ఆనాడు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియామకం కావటం. మా తెలంగాణ యావత్ బ్రాహ్మణులందరికీ గర్వకారణం మునుముందు వారు మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా పి.వి జిల్లా సాధన సమితి అధ్యక్షుడిగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఒక పత్రిక ప్రకటన చేశారు. ఇట్టి కార్యక్రమంలో పోచంపల్లి రమణారావు రాష్ట్ర అధ్యక్షులు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు కానాల శ్యాంసుందర్రావు రాష్ట్ర కోశాధికారి ఊరే ప్రసాద రావు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంప రామారావు. గూడ జయరాం నర్వ రఘు శశాంక్ మోహన్ డాక్టర్ శ్రీధర్, తదితర బ్రాహ్మణ సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

## 5 న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలు జయప్రదం చేయండి.

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వాళ్లు అడుగు ప్రభావతి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.: ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మందుల కొరత డాక్టర్ల కొరత తీర్చాలని పి హెచ్ సి స్థాయిలో ఉన్న సమస్యలను వెలికి తీయడానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వేలు నిర్వహించనున్నట్లు ఈ సర్వేలోప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వార్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలుడు ప్రభావతి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మర్రిగూడ మండల కేంద్రం రాజుపేట తండాలో ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా సభ్యత్వ నమోదుకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సరియైన వసతులు కల్పించాలని ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు ఇటీవల కాలంలో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ అధికమైందని ప్రభుత్వ వైద్యం నిర్లక్ష్యానికి గురికావడం వలన ప్రజలలో అపనమ్మకం ఏర్పడి ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్నారని తెలిపారు. ఈ అపవాదు తొలగించడానికి ఐద్వా తరపున కృషి చేయనున్నట్లు తెలిపారు ప్రజలకు చిత్తశుద్ధితో మెరుగైన వైద్యం అందించినట్లయితే అత్యధికంగా ప్రజలు ఉచిత వైద్యానికే వస్తారని తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నూతన టెక్నాలజీతో పరికరాలు, ఎక్రేలు ల్యాబ్లు,రక్త పరీక్షలు విరివిగా చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలఐద్వా కార్యదర్శి దామెర లక్ష్మీ నాయకురాలు కొడదల కల్పన కేశ బోయిన యాదమ్మ భుజాలు సోనా లలిత వెంకమ్మ లక్ష్మీ మల్లమ్మ రాములమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు రావలసిన బి ఏ ఎస్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి




. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించిన విద్యార్థులకు సంబంధించిన ఫీజు బుక్స్ తదితర సౌకర్యాల బిల్లులు ప్రభుత్వం వెంటనే ప్రైవేటు విద్యాసంస్థలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారుమంగళవారం సుందరయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్సీ ఎస్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి లాటరీ ద్వారా ఎంపిక చేసి ప్రైవేటు విద్యాసంస్థలకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా పంపుతున్న విద్యార్థులకు ప్రభుత్వము నుండి 4 సంవత్సరాలుగా రావలసిన బిల్లులు ప్రైవేటు విద్యాసంస్థలకు ఇవ్వకపోవడంతో అట్టి విద్యార్థులను స్కూలుకి రానివ్వకుండా ,బుక్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రైవేటు విద్యాసంస్థలతో మాట్లాడి విద్యార్థుల విద్య కొనసాగే విధంగా, బుక్స్ వెంటనే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు పేద విద్యార్థులకు 25% విద్యానందించాలనే నిబంధన పాటిస్తున్నాయా లేవా అని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు నియంత్రణ లేకుండా తమ ఇష్టానుసారం డొనేషన్ల పేరుతో, ట్యూషన్ ఫీజు పేరుతో బుక్స్ యూనిఫామ్ అమ్ముతూ పేదల నుండి జలగల్లా పట్టి పీలుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు చార్ట్ ను స్కూలు బయట ప్రదర్శించాలని స్కూల్ ప్రాంగణంలో ఇతర వ్యాపార వ్యవహారాలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ దండెంపల్లి సరోజ గాదె నరసింహ ఆవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన హెడ్మాస్టర్ ని సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించిన ఎ.ఇమ్మాని యేల్ సోమవారం పదవి విరమణ పొందారు. మంగళవారం గద్వాలకు చేరుకున్న ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో పదవి వివరణ పొందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎ.ఇమ్మానియేల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలలో చదువుకున్న శ్రీనివాస్ శెట్టి నేడు ఎస్బిఐ బ్యాంక్ సంస్థ ఛైర్మన్ నియామకం కావడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాలలో ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలో ఉద్యోగాలు చేయడం జరుగుతుందన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదిగి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు, గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ. కోటి రూపాయలు ఆర్థిక సహాయం

-సిగాచి ఫార్మా పరిశ్రమని సందర్శించిన సీఎం

-పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష

-ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు

-చేపట్టాలని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను మంగళవారం సందర్శించిన సిఎం రేవంత్ రెడ్డి. భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం తెలియజేశారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాద నికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటం అని అల్లారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమ లలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం అధికారుల బృందం పరిశ్రమలను తనిఖీ చేయాలని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతి కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి రూ. కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ.10 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన కార్మికులకు రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. తక్షణ సహాయంగా మృతుల కుటుంబ సభ్యులకు రూ లక్ష రూపాయలు, క్షతగాత్రులకు, రూ.50 వేల రూపాయలు అందజేయాలని స్థానిక కలెక్టర్ కు ఆదేశించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం ప్రమాదంలో గాయపడి పఠాన్ చేరు లోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిర్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ఐడిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి.ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి కెమికల్ పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి.

మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి.

సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.లోకల్ గైడ్,: సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో చిగాచి కెమికల్ పరిశ్రమలో ప్రమాదం జరిగి 35 మంది కార్మికులు మరణించడం,30 మందికి పైగా క్షతగాత్రులు అవ్వడం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని,మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, గాయాల పాలైన కార్మికులకు 50 లక్షల నష్టపరిహారం వారు కోలుకునే వరకు పూర్తి వైద్య సహాయం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చిగాచి రసాయన పరిశ్రమ ప్రమాదంపై ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల అలసత్వం, యాజమాన్యాల దోపిడీ వలన పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల బతుకులు గాల్లో దీపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో నైపుణ్యంలేని వలస కార్మికులతో పనిచేయించడం, ఫ్యాక్టరీలలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం యజమాన్యాల దోపిడీ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు పదేపదే జరుగుతున్నాయని విమర్శించారు. ఫ్యాక్టరీలలో నిరంతరం భద్రత ప్రమాణాలపై తనిఖీ చేయాల్సిన ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, కార్మిక శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. కార్మికులకు రక్షణగా అనేక చట్టాలు ఉన్నప్పటికీ యాజమాన్యాలు ప్రభుత్వాలు కుమ్మక్కై కార్మికులను దోపిడీ చేస్తున్నాయని.నూతన లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికుల వేతనాలకు హక్కులకు ప్రాణాలకు ఇక ఎలాంటి గ్యారెంటీ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రులు,ముఖ్యమంత్రి ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి తూతూ మంత్రంగా వ్యవహరించకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని,ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మరణించిన, క్షతగాత్రులైన కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నక్సలైట్ల ను సైతం ఎదురించి సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి



లోకల్ గైడ్ షాద్ నగర్ బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ న్యాయవాది, రామచందర్ రావు %ఎబ% హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ,వారికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ఎంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఈ రోజు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎదిగిన శ్రీ రామచందర్ రావు , బాల్యం నుంచే అణువణువున దేశభక్తి కలిగి,నమ్మిన సిద్ధాంతం కోసం నక్సలైట్ల కు ఎదురొడ్డి నిలబడి, ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్తి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాట ప్రతిమగల నాయకుడు రామచందర్ రావు విద్యార్తి నాయకుడిగా, కార్పొరేటర్ గా, రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా,బీజేపీ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ గా ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను అధికార పార్టీ లు అరెస్ట్ చేసినప్పుడు తానే ముందుండి,ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డ ప్రముఖ న్యాయవాది శ్రీ రామచందర్ రావు జీవితంలో గెలుపోటములు సమానంగా చూసే అనుభవశాలి ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలపై రాజకీయంగా మరియు న్యాయపరంగా వారికి అండగా నిలబడ్డ నాయకుడు రామచందర్ రావు బీజేపీ అధిష్ఠానం జాతీయ పార్టీ పెద్దలు,ఆయన సేవలు గుర్తించి వారికి ఈ బాధ్యత కట్టబెట్టడం సామాన్య కార్యకర్త సైతం గర్వించదగ్గ విషయం సామాన్య కార్యకర్త ను కూడా గుర్తించి వారినీ అందలం ఎక్కించే పార్టీ ఒక్క బీజేపీ పార్టీనే కస్టపడి పనిచేసే కార్యకర్త లకు తమదైన శైలిలో గుర్తింపు ఇస్తూ వారిని తగిన బాధ్యతలు ఇస్తూ ఎంతో మంది సామాన్య కార్యకర్త ను జాతీయ నాయకులుగా గుర్తింపు ఇచ్చిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీబీజేపీ పార్టీనే అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని పార్టీ పెద్దలు అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అది మన పార్టీ ఎదుగుదలకే అనే విషయాన్ని మరవద్దని కార్యకర్తలకు సూచిస్తున్నట్లు తెలిపారు.

## "త్వరలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు"



జనగామ జిల్లా. ప్రతినిధి (లోకల్ గైడ్):– మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హిందూ సంస్థల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ప్రముఖ ఆధ్యాత్మిక వక్త , గో సేవ విభాగం తెలంగాణ ప్రాంత ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలైన యువ విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పశు సంరక్షణ, పోషణలపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛమైన వాతావరణం, నాణ్యమైన జీవన ప్రమాణాలతో భవిష్యత్తు వైపు అడుగులు వేసేందుకు మార్గనిర్దేశన చేసేందుకు వచ్చే సెప్టెంబర్ నెలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలలో యావత్ విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొనాలని, పాఠశాలలు, కళాశాలల వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతలు ఆపై నగర స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు విశేష గుర్తింపు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, గో సేవ జనగామ దమ్మన్న మాధవరెడ్డి, ముక్క స్వామి, చిక్కుడు నగేష్, సత్యం, అంచూరి రమేష్, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, భజరంగ్ దల్ నగర కన్వీనర్ యామంకి రాఖేష్ తదితరులు పాల్గొన్నారు..

## పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు దిశగా అడుగులు

10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది...



సుల్తానాబాద్ 'జులై .01 లోకల్ గైడ్:18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా...సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు అలాగే ?33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా మాట్లాడుతూ...రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్లు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆధారాలు లేకుండా క్రమశిక్షణ చర్యల పేరిట చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి

పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్.



పెద్దపెల్లి ,,జూన్ 01. లోకల్ గైడ్:ఎలాంటి ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు, క్రమశిక్షణ పేరుతో చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ డిమాండ్ చేశారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి కి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖకు సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రెస్ భవన్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన అనుచరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేసిన అక్రమాలపై, సంఘానికి అతను చేస్తున్న అన్యాయంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 6 డిఏలు పెండింగ్, పిఆర్సి ఆలస్యం, సర్వీస్ రూల్స్ మూలన పడ్డ సమయంలో సమస్య పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయకుండా ఇలా చురుకుగా పనిచేసే కార్యకర్తలను సస్పెండ్ చేయటం దౌర్భాగ్యమన్నారు. శ్రీపాల్ రెడ్డి అవినీతి బాగోతాన్ని అన్ని ఆధారాలతో రాబోయే రోజుల్లో బయట పెడతామని ప్రకటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు పన్నినా కార్యకర్తల నుండి, ఉపాధ్యాయ సమాజం నుండి తనను వేరుచేయలేరని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో తనను సస్పెండ్ చేసారని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టగా తీసుకున్న నరేందర్ రెడ్డి ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా శ్రీపాల్ రెడ్డి పనిచేసిన తీరుపై కమిటీ వేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అసలు అతను పి ఆర్ టి యు టి ఎస్ ఎం ఎల్ సి కాదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజమౌళి, రామన్న, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కుమార్ రఘుబాబు, సతీష్, అరుణ్ కుమార్, రవి, నాగరాజు, సంపత్, స్వామి, రాజిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి



జనగామ జిల్లా (లోకల్ గైడ్):–సిపిఎం జనగామ పట్టణ కమిటీ సమావేశం ఎండి అజారుద్దీన్ అధ్యక్షతన గిర్నిగడ్డ ఏరియాలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎండి అబ్బాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు పట్టణాల్లో పేర్కపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం లేకపోవడంతో–మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రజలు తిరుగుతూ ఉన్నారు. స్పెషల్ అధికారులు సరిగ్గా పనిచేయకపోవడంతో పట్టణాలలో సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాలం గడుపుతున్నారు పట్టణాలలో పారిశుద్ధ్య సమస్యలు డ్రైనేజీ వీధిలైట్లు కోతులు కుక్కలు పందులు దోమలు దుమ్ము ధూళి వీధి దీపాలు వివిధ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు అన్ని రకాల కొత్త పెన్షన్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పట్టణ ప్రాంతాలలో పనులు దొరకక ధరలు పెరిగి విద్య వైద్యం అందగా ఇబ్బందులు పడుతున్నారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పట్టణ ప్రగతికి తోడ్పడాలని అన్నారు. జనగామ పట్టణంలో కూడా పేరుకపోయిన ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపాడుదామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి. బూడిద గోపి బాల్నే వెంకట మల్లయ్య. కళ్యాణం లింగం పల్లెర్ల లలిత పాముకుంట్ల చందు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి మహిళపై అత్యాచారం చేసి చంపిన నిందితుని కఠినంగా శిక్షించాలి.

ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.: గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళపై అత్యంత దారుణంగా ఆర్ఎంపీ మహేష్ గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి అత్యాచారం చేసి చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మహిళలను మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని అలుసుగా భావించి అత్యంత దారుణాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపి తన అత్తకు వైద్యం చేస్తానని పేరుతో తోడుగా వచ్చిన మహిళలను కారులో ఎక్కించుకొని చంపి సాక్ష్యం లేకుండా ఎక్కడో పడేయాలని క్రిమినల్ మైండ్ తో వ్యవహరించిన మహేష్ ను అత్యంత కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల లోపే నిందితునికి కఠిన కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళలు వృద్ధులు చిన్నారుల పైన ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయని మద్యం మత్తు పదార్థాలు సేవించడం వలన అనేక దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. క్రిమినల్ నేరస్తులను గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని వారికి సరియగు కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. జ్యోతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని 10 లక్షల పరిహారం ఇవ్వాలని ఐద్వా జిల్లా కమిటీ ధ్వరా కోరారు.

## వావిలాల గ్రామంలో ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి -హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..కాటా శ్రీనివాస్ గౌడ్

పఠాన్ చేరు, లోకల్ గైడ్ (ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని వావిలాల గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మన సంప్రదాయాలు, ఆచారాలు మన సమాజానికి ఐక్యతను, శాంతిని ప్రసాదిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన - నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : (లోకల్ గైడ్) భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని అన్నారు.. పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేత అని అన్నారు.రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొగిలిగిద్దలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్**

**బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వై. రవీందర్ యాదవ్**



( లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్. )ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మంగళవారం శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాయకుడు వై. రవీందర్ యాదవ్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పొందారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి యేటా ఆషాడ మాసంలో గ్రామదేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బుగ్గ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, రాయికల్ వెంకట్ రెడ్డి, రవి గౌడ్, నగరం శ్రీను, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంస్కృతిక శాఖ సలహాదారులుగా దరువు అంజన్న జనగామ కవులు కళాకారుల హర్షం



జనగామ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్):-తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహా సభ్యులుగా ఉస్మానియా ఉద్యమ కెరటం, గాయకులు దరువు అంజన్నను,జనగామ జిల్లా కళాకారులు ఒగ్గు రవిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేసింది.మలిదశ తెలంగాణ ఉద్యమంలో గాయకుడిగా అనేక వేదికలపై పాటలు పాడి ప్రజల్ని ఉద్యమం వైపు మల్లించిన గొప్ప కళాకారుడు దరువు అంజన్న అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవలను గుర్తించి సాంస్కృతిక శాఖలో సలహాదారులుగా నియమించడం అంజన్నను సముచితంగా గౌరవించడమే అని అన్నారు.



అలాగే జనగామ ప్రాంతానికి చెందిన ఒగ్గు రవి సలహాదారుగా నియమించడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇరువురికి హర్షం వ్యక్తం చేసిన వారిలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ,అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్, గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,తెలంగాణ కళాకారుల వేదిక గొలుసుల ఎల్లయ్య, కడారి శ్రీను, అంబాల శ్రీనివాస్ గౌడ్, కవయిత్రులు కొక్కొండ జగదీశ్వరి, బుదారపు లావణ్య, కొట్టె శ్రీలత, మచ్చ రేష్మ, దిగోజు శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు.

# : ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో

### -ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం






శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ (ప్రతినిధి): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బిసి రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బి జె రావు, డాక్టర్ రవి ఆండ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ..మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బిసి రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నినాదం 'ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు, సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం, గౌరవించడం. డాక్టర్ బిసి రాయ్ లండన్ లో రెండున్నర సంవత్సరాలలోనే ఏంఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన వైద్యుడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాడు. ఆయన మెడికల్ కళాశాల ఆచార్యునిగా, ఎమ్మెల్యేగా, కలకత్తా నగర మేయరుగా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా14 సంవత్సరములు పనిచేస్తూ వైద్యసేవలు అందించారు. వారి పదవీకాలంలో దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, హాబ్రా నగరాలకు ఆయనే పునాది వేశాడు. ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లకు అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే మెడికల్ జర్నల్స్ కు సంపాదకునిగా పనిచేశారు. కలకత్తా నగరంలో, వెస్ట్ బెంగాల్ లోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు, వైద్య కళాశాలల ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించారు. ముఖ్యంగా కలకత్తా నగరంలో పిల్లలకు, మహిళలకు, క్యాన్సర్ పేషంట్లకు ప్రత్యేక హాస్పిటళ్ళను ఏర్పాటు చేయించారు. నర్సింగ్ శిక్షణ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేయించారు. ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్ని అందచేయడంతో పాటు వారి పేరు మీద జాతీయస్థాయిలో అనేక రంగాలలో లబ్ధప్రతిష్టులైన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతూ ఉంది అని తెలిపారు. వైద్యులను మన దేశంలో వైద్యో నారాయణో హరిః అని అంటాము అని తెలిపారు. డబ్బుహెచ్ ఓ ద్వారా వైద్యశాస్త్రంలో అనేక పరిశోధనలు జరిపి సమాజంలో ఉత్పన్న మవుతున్న వ్యాధులకు చికిత్సలను కనుగొనడం జరిగింది. ఇంకా మరిన్ని పరిశోధనలు జరుగవలసిన అవసరం ఉంది. వైద్య సంబంధిత ఖర్చులు బీద, మధ్యతరగతి వారు భరించలేని స్థితిలో ఉన్నాయి అని అన్నారు. ప్రస్తుతం మనదేశంలో డాక్టరు, పేషంటుల నిష్పత్తి 1:834 గా ఉంది. జనరల్ ఫిజీషియన్ల కొరత అధికంగా ఉంది. జనరల్ ఫిజీషియన్ అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి, పేషంటు యొక్క స్థితిగతులు, ఆరోగ్య సంబంధ విషయాలు అతడికి ఎక్కువగా అవగాహన ఉంటుంది. వారు అందుబాటులో లేకపోవడంతో సాధారణ వ్యాధులకు కూడా స్పెషలిస్టులను సంప్రదించవలసి వస్తుంది. ఫలితంగా ఎక్కువ సమయం వేచి ఉండటం, దాంతో వైద్య ఖర్చులు పెరగడంతో పాటు నివారించగల వ్యాధులు కూడా ప్రాణాంతక పరిస్థితులుగా మారడం జరుగుతుంది. ఒకప్పుడు జనరల్ ఫిజీషియన్ పేషంటు యొక్క రక్షణలో మొదటి వరుసలో ఉండేవాడు. ప్రస్తుత కాలంలో కనుమరుగవు తున్నాడు. ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒక వ్యాపార రంగంగా మారింది. ప్రభుత్వం వారు జనరల్ ఫిజీషియన్ల సంఖ్యను పెంచే ఏర్పాటు చేయాలి. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు మరిన్ని పరిశోధనలు చేసి వైద్య ఖర్చులు తగ్గించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బి సి రాయ్ పురస్కారాలు ( శాలువ, జ్ఞాపిక, పగిడి) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సిహెచ్ వెంకటేశ్వరరావు, జి.వి రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, ఎల్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు.... అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




రామగుండం: జులై 01. : లోకల్ గైడ్:సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీా% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) )నుండి మరియు 22 (2) ( ఎ), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-07-2025 ఉదయం 6:00 నుండి 01-08-2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు

## పోలీసులు అంటే కర్కశం కాదు జాలి కూడా ఉంటుంది....

మరణించిన కుక్క పట్ల కానిస్టేబుల్ ఔదార్యం...



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామ క్రాస్ రోడ్ వద్ద గుర్తుతెలియని ఓ వాహనం ఢీకొట్టడం వలన మంగళవారం ఓ కుక్క చనిపోయింది.అయితే చనిపోయిన ఆ కుక్క వేరే వాహనాల కింద పడి నుజ్జునుజు కాకూడదని కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సుధీర్ అనే కానిస్టేబుల్ అదే రోడ్డులో తాను డ్యూటీకి వెళ్లే క్రమంలో గమనించి ఆ చనిపోయిన కుక్క మృతదేహాన్ని రోడ్డుకు అవతల వైపుకు దూరంగా తీసివేశారు.ఇది గమనించిన స్థానికులు అటుగా వెళుతున్న ప్రయాణికులు కానిస్టేబుల్ మరణించిన కుక్క పట్ల చూపిన ఔదార్యానికి ప్రతి ఒక్కరు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.రోడ్డుపై ప్రమాదాలు జరిగిన సమయంలో వీడియోలు,సెల్ఫీలు తీసే ఈ కాలంలో ఒక కుక్క మరణిస్తే ఆ కుక్క మృతదేహాన్ని తానే స్వయంగా రోడ్డుకు అవతల వైపున వేయడం అందరిని ఆలోచింపజేసింది.ఆయనను ప్రతి ఒక్కరు మార్గదర్శకంగా తీసుకొని రోడ్డుపై ప్రమాదాలు జరిగి జంతువులైన,అదేవిధంగా మనుషులైనా గాయపడ్డా,ఎవరైనా మరణించిన వెంటనే వారికి సహాయం అందించే విధంగా వ్యవహరించాలని,చూసి చూడనట్లుగా చూసిన సమయంలో వీడియోలు,సెల్ఫీలు తీసి పోస్ట్ చేయడం కాదు సహాయం కూడా అందించి మనం మనుషులం మానవత్వం చాటుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేసిన పోలీసులు.



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల ఆస్తుల పరిరక్షణే తమ ప్రథమ కర్తవ్యమని మందమర్రి పోలీసులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అద్భుతమైన ఫలితాలను సాధించారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు197పోగొట్టుకున్న,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల రికవరీ చేసిన1లక్ష2వేల విలువైన 7మొబైల్ ఫోన్లను మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి మంగళవారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల ఆస్తులను కాపాడటంలో,నేరాలు అరికట్టడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు.రామగుండం సిపి,మంచిర్యాల డిసిపి ల మార్గదర్శకంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిఈఐఆర్ ఫిర్యాదుల కొరకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని మందమర్రి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఈ పోర్టల్‌లో 280ఫిర్యాదులు నమోదు కాగా,తమ సిబ్బంది కృషితో197ఫోన్లను రికవరీ చేసి,సంబందిత యజమానులకు అప్పగించామని తెలిపారు.మిగిలిన ఫోన్లను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని,ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగమని,దానిని పోగొట్టుకున్నప్పుడు ప్రజలు పడే ఆవేదనను తాము అర్థం చేసుకోగలమని అందుకే టెక్నాలజీ సహాయంతో వారికి సత్వర సేవలు అందించడమే తమ లక్ష్యం అని తెలిపారు.ఈ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే,ఆ ఫోన్ ఐఎంఈఐ నంబర్ బ్లాక్ చేయబడుతుందని,దీంతో దేశంలో ఏ నెట్‌వర్క్‌లోనైనా ఆ ఫోన్ పని చేయదని,ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా ఏమాత్రం ఆందోళన చెందకుండా వెంటనే వెంటనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ ఫోన్‌ను బ్లాక్ చేయాలని కోరారు.మొబైల్ ఫోన్ ల రికవరీలో కీలకపాత్ర పోషించిన టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంటరీ ఇన్చార్జిగా నియమించడం నా అదృష్టం...

సంక్షేమ పథకాలు అమలు ఎక్కువ.. ప్రచారంలో తక్కువ...

వ్యవసాయం అంటేనే నిజామాబాద్...పార్లమెంటరీ స్థాయి

కాంగ్రెస్ సమావేశంలో మంత్రి సీతక్క...




GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Irrigation & CAD Department – Administrative approval for the work "Estimate for Revival and Restoration of Brahmangaon Lift Irrigation Scheme-I & II near Kowtha Village, Basar Mandal, Nirmal District" for an amount of Rs.588.20 lakhs – Accorded – Orders – Issued.
IRRIGATION & CAD (M) DEPARTMENT
G.O.Rt.No. 131 Dated: 30-06-2025
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) ఎన్నడూ జరగని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రచారంలో వెనకబడ్డామని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంటరీ స్థాయి కాంగ్రెస్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిజామాబాద్ జిల్లా అంటేనే వ్యవసాయమని అన్నారు. రాష్ట్రంలో అందరి కంటే ముందే వరి నాట్లు నాటుతారని తెలిపారు. ఈ జిల్లాకు ఇంచార్జ్ మంత్రి కావటం తన అదృష్టమని అన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 4 న ఖర్గే హైదరాబాద్ రానున్నారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలు తప్పకుండా వెళ్ళాలని సూచించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఖర్గే మీటింగ్ కు అందరూ రావాలన్నారు. కార్యకర్తలు, నేతలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సన్నబియ్యంతో పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇస్తామని కెసీఆర్ మోసం చేసారని తెలిపారు. తాము సంవత్సరంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.కాళేశ్వరం కులేశ్వరం అయిందన్నారు. కాంగ్రెస్పార్టీ త్యాగాల పార్టీ అని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గుడ్ లీడర్స్ గా ఉండాలి గాని, గ్రూప్ లీడర్స్ గా ఉండకూడదని కోరారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బనక చర్ల విషయంలో వాటర్ బోర్డు కమిషన్ తెలంగాణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తీర్పు ను బి.అర్.ఎస్. విజయం అని చెబుతున్నారన్నారు. సీఎం రేవంత్ సర్కార్ కృషి వల్లే బనక చర్ల ప్రాజెక్టు పై తెలంగాణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. రాజ్యాంగాన్ని ఆరెస్సెస్, బీజేపీ నిర్వీర్యం చేసే పనిలో ఉన్నాయని పేర్కొన్నారు. బిజెపి కామన్ సివిల్ కోడ్ ను అమలు చేయాలని చూస్తోందన్నారు. దీనిపై ఖర్గే దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎమ్ చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో అత్యధికంగా వరి సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే రైతులకు అండగా నిలుస్తూన్నాయన్నారు. కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నాడు.. కాంగ్రెస్ వరి వేస్తే 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దక్షిణ భారత దేశంపైబిజెపి వివక్ష చూపుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ చేయటం లేదని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా పని చేయాలని సూచించారు. గత బి.అర్.ఎస్. ప్రభుత్వం తప్పుడు సర్వేలతో.. వచ్చేది మా ప్రభుత్వం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన పనులు చెప్పడం లో ఫెయిల్ అవుతున్నామని పేర్కొన్నారు.

# బ్రహ్మాణ్ గావ్ ఎత్తిపోతల పథకానికి 5 కోట్ల 88 లక్షలు,దేవాలయాల నిర్మాణానికి 84 లక్షల రూపాయల నిధులు మంజూరు.

ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్.



నిర్మల్ : లోకల్ గైడ్ : ముధోల్ నియోజకవర్గంలోని బ్రహ్మాణ్ గావ్ ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు 5 కోట్ల 88 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియంజేశారంలి



అప్పట్లో 2013 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6100 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా 80 కోట్లతో పనులు పూర్తి చేస్తే, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతాంగానికి చుక్క సాగునీరు అందలేదన్నారు. ఎత్తిపోతల పరికరాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఎత్తుకెళ్లడంతో మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. పథకం పనులను పరిశీలించి పూర్తి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. అసెంబ్లీలో పారుదల శాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఐదు కోట్ల 88 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. మరమ్మత్తులు పూర్తయితే రైతుల దశాబ్దాల కలనెరవేరుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు దేవాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు ఆయన తెలియజేశారు.ఆ వివరాలు తెలియజేస్తూ పల్సి గ్రామంలోని దత్తాత్రి టెంపుల్ కి 12 లక్షలు, కుంటాల మండలంలోని ఓల శివాలయ నిర్మాణానికి 7 లక్షల రూపాయలు, కుంటాల మండల కేంద్రంలోని గజ్జలమ్మ 15 లక్షల రూపాయల నిధులు, తానూర్ మండలంలోని బేల్ తరోడా హనుమాన్ మందిర్ కు ఫేజ్ వన్ లో 15 లక్షల రూపాయలు, కుంసర గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఫే జ్ వన్ లో 25 లక్షలు రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు చెప్పారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదు.

**బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఎంపికైన విద్యార్థులకు తిరిగి పాఠశాలలో చేర్చుకోవాలి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.విద్యార్థుల జీవితాలతో చెలగాటమారడం సరికాదని, వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకంలో చదువుకుంటున్న విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్చుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాల, నవోదయ రెసిడెన్షియల్ క్యాంపస్ ముందు ఆందోళన నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకం కింద మా పిల్లలను జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో డ్రా ద్వారా ఎంపిక చేశారని ఆ విధంగానే మేము గత కొన్ని సంవత్సరాలుగా నవోదయ పాఠశాలలో నవోదయరెసిడెన్షియల్ లో మా పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు గత కొన్ని సంవత్సరాలుగా రావడంలేదని మా పిల్లలను ఈ సంవత్సరం పాఠశాల ఫీజులు చెల్లించాలని నవోదయ పాఠశాల యాజమాన్యం చెబుతున్నారన్నారు. డ్రా తీసే సమయంలోనే పదవ తరగతి వరకు నవోదయ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్స్ స్కీం కిందనే చదువుకుంటున్నట్టు అధికారులు చెప్పారని తిరిగి ఇప్పుడు ఫీజులు కట్టండి లేకుంటే పాఠశాల నుండి పిల్లలను తీసుకొని నచ్చిన పాఠశాలలో చేర్పించండి అంటూ పాఠశాల యాజమాన్యం మాట్లాడడం దారుణం అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు కావస్తున్న మా పిల్లల భవిష్యత్తు అంధకారంలో ఉండిపోయిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ సంవత్సరం ప్రభుత్వం 100 మంది విద్యార్థులను బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపిక చేసి ఇదే పాఠశాలకు పంపిస్తున్నారని మరి గతంలో ఎంపికైన మా పరిస్థితి ఏంటో చెప్పాలన్నారు. ఈ ఒక్క నవోదయ పాఠశాలల్లోని 80 మంది బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్నారని అధికారులు దయవుంచి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు ధరావత్ శీను, చిన్న పండు సైదులు ,గట్టు సతీష్, శ్యామ్, మామిడి శ్రీనివాస్, లక్ష్మీ, ఉపేందర్ ,అరుణ, నగేష్ , ధరావత్ భవ్ సింగ్,సునీత, ప్రియాంక ,రామారావు, నాగరాజు, శైలజ, ప్రియాంక, పద్మ, సైదులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలు పోలీస్ శాఖ నిబంధనలు తప్పకుండా పాటించాలి...పోలీస్ కమిషనర్ వెల్లడి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆయా డివిజన్ లలో గల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కమిషనరేట్ ఆధ్వర్యంలో విధించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదన్నారు.విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని చెప్పారు..

ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం ఉందని తెలిపారు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని అన్నారు..ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని సూచించారు..మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలిలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు..ఎవరైనా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు..జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు..నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు..బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేశారు.. పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికార ఉత్తర్వులను జారీచేశారు. ఇట్టి ఉత్తర్వులు 01-07-2025 నుండి తేది 15-07-2025 వరకు అమలులో ఉంటుందని తెలిపారు.. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# సీసీ రోడ్డుపై పెద్ద రంధ్రం.

**- కోట్ల హనుమాన్ దేవాలయం దగ్గర పొంచి ఉన్న ప్రమాదం**

- సమస్యను పరిష్కరించాలని స్థానికుల ఆవేదన.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని కోట్ల హనుమాన్ దేవాలయం దగ్గర మోరీ పైన సీసీ బెడ్డు పాడై, పెద్దగా రంధ్రం ఏర్పడింది. నిత్యం ఇదే మార్గం గుండా ఎస్సీ కాలనీ నుంచి తాండూర్ సంగారెడ్డి ప్రధాన రహదారి గుండా అనేకమంది రైతులు వాహనదారులు, వెళ్తుంటారు.ఆదమరిచి వానంపై వేగంగా వెళితే గనక రంధ్రంలో పడి ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎస్సీ కాలానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల హనుమాన్ దేవాలయం ముందు భాగం నుంచి మోరి ఉండటంతో, మోరి నీరు కూడా సాఫీగా వెళ్లలేక నీరు మొత్తం రోడ్డుపైకి ప్రవహించడంతో, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి మోరిపైన సిసి బెడ్ ను నిర్మించి తమ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 గురికి జైలు శిక్ష మరియు 6 మందికి జరిమానా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్)నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలునడుపడం వలన 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. ఈ క్రమంలో జులై 1వ తేదీ నాడు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని నేడు జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా బేగం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహన్ శిక్షలు విధించారు..నిజామాబాద్ అంబేద్కర్కాలనీ కి చెందిన రాజు కు నిజామాబాద్ 02 రోజుల జైలు శిక్ష విధించగా రాథోడ్ సూర్య సంతోష్నగర్ నిజామాబాద్ కు చెందిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు అలాగేవేముల చిన్న యోగేష్ వినాయకనగర్ 02 రోజుల జైలు శిక్ష, నర్సారెడ్డి బ్యాంక్కాలనీ నిజామాబాద్ ఒక రోజు జైలు శిక్ష మరియు మల్లికార్జున్ నవీపేట్ కు చెందిన వ్యక్తికి 01 రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే నాలుగో టౌన్ పరిధిలోని బోర్గాం గ్రామానికి చెందిన రాజుకు ఒకరోజు జైలు శిక్ష మరియు నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పండనోళ్ల నాగపూర్ కు చెందిన రాజు 07 రోజుల జైలు శిక్ష విధించారు..నిజామాబాద్ రూరల్ పి.యస్ పరిధిలోని నయాబ్ రసూల్ నైబ్ ,కోకిలంపాడుకు, ప్రకాశం 02 రోజులు జైలు శిక్ష అలాగే నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాన్సువాడ సాయిలుకు 02 రోజులు జైలు శిక్ష..డిచ్ పల్లి పరిధిలోని సుద్ధపల్లి కి చెందిన షేక్ సకీమ్ ఒక రోజు జైలు శిక్ష.అలాగే ధర్మారం గ్రామానికి చెందిన సిద్దులుకుఒక రోజు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమముగా ఉంచుకోవాలని సూచించారు..

# బిఎన్ తిమ్మాపురం కాలనీలో మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ సదుపాయలు త్వరగా పూర్తి చేయాలి . భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్,: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని హుస్సేనాబాద్ కాలనీ లో బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టులో ముంపుకి గురైన బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు కేటాయించిన బిఎన్ తిమ్మాపురం కాలనీలో మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ సదుపాయలు త్వరగా



పూర్తి చేయాలని అధికారులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి కాలనీ ని పరిశీలించారు.కాలనీకి కావాల్సిన అన్ని సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామస్తులు కొత్త రోడ్డు సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితులు గ్రామాన్ని, ఇంటిని నిర్మించుకునేందుకు గ్రామస్థులతో మాట్లాడి త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని చెప్పారు. కాలనీలో త్వరగా మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ వంటి సదుపాయలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన.జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సిసి రోడ్ పనులకు శంకుస్థాపనజిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సిసి రోడ్ పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, బర్రె జహంగీర్, తాంగేళ్లపల్లి రవి కుమార్, పిన్నం రాజు, పిట్టల బాలరాజ్, మంగ ప్రవీణ్, చిక్కుల వెంకటేష్, ప్రదీప్ సలావుద్దిన్, ఈరపాక నర్సింహా, జగన్, కైరం కొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్, ఆదినారాయణ, సోమయ్య, సమీర్, అఫ్రోస్, బుర్హాన్ పాల్గొన్నారు.

# : గుండెపోటుతో మృతిచెందిన వీడియో జర్నలిస్ట్

పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలు, జర్నలిస్టులు



బిహనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున 25 వేల రూపాయల తక్షణ సాయం.హనుమకొండ టౌన్ : నిన్న గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు హరిణి రామ్ ప్రసాద్ మృతదేహానికి మంగళవారం ఉదయం ఎంజీఎం ఆస్పత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు తరలించారు. క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు రామ్ ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబసభ్యులను ఓదార్చారు. రామ్ ప్రసాద్ కు నివాళులు అర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, టీయూడబ్ల్యూజే(143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, సీనియర్ జర్నలిస్టులు సీహెచ్ సుధాకర్, మెండు రవీందర్, వేముల రాజేశ్వర్ రావు, పొగాకుల అశోక్, బూరం ప్రశాంత్, దొంతు నవీన్, తిరుపతి, రాజు, వేణు,కిషోర్, వీడియో జర్నలిస్టులు తిరుమల్,రామ్ చందర్, సుధీర్, రామరాజు,ప్రదీప్, వాజీద్,రాజు, వంశీ,సుధాకర్, రాజ్ కుమార్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, అంజనేయులు, దిలీప్ తదితరులు రామ్ ప్రసాద్ అమర్ రహే అని నినాదాలు చేసి 2 నిమిషాలు మౌనం పాటించారు.

# అకింత భావంతో అందించేది వైద్య సేవలు.... వైద్యులను ఎంత కొనియాడిన తక్కువే...సలీం,రాజేందర్..





బాన్సువాడ ప్రతినిధి (లోకల్ గైడ్)అంకిత భావంతో అవిశ్రాంత సేవలు అందిస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న వైద్య సేవలు అమూల్యమైనవని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ సలీం, దళిత బహుజన ఫ్రంట్ మాజీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ లు పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని అఖిల ఆస్పత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ పుట్ట భవానిలను వారు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కారించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వైద్యుల నిస్వార్థ సేవల వల్ల ఎంతోమందికి పునర్జన్మనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, లీగల్ సెల్ అధ్యక్షురాలు న్యాయవాది షబానా బేగం మరియు మహిళా అధ్యక్షురాలు సట్ల జమున మరియు కామారెడ్డి జిల్లా ప్రతినిధులు కట్లకుంట రామచందర్, అన్వర్ గౌరీ,, శ్రీకాంత్ (అభి )శ్రీనివాసరావు,, ఎం.వి భాస్కర్, శ్రీనివాస్,రాజు, న్యాయవాది నరసింహ చారి, మొహమ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..



మంచిర్యాల ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నగరా వాటిక కన్నాల పార్కు,నర్సరీలను మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మంగళవారం తనిఖీ చేసి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా త్వరలో బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టనున్నందున బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు మార్కింగ్ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బంది రోడ్డు వెడల్పు పనులకు సంబంధించిన మార్కింగ్ చేశారు.ఈ



కార్యక్రమంలో ఎఈ,టి పి బి ఓ,ఎన్విరాన్మెంట్ ఇంజినీర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత నేత్ర చికిత్స శిబిరం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పట్టణంలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నేడు ఉదయం 8గంటల నుండి11గంటల వరకు కరీంనగర్ రేకుర్తి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సిసిసి శ్రీరాంపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్ తెలిపారు.కంటికి సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు కంటి వైద్యనిపుణులతో నిర్వహించబడునని,అవసరమైన వారికి మందులు అందజేస్తామని,అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ నేత్ర వైద్య శిబిరంలో 50సంవత్సరాలు పైబడిన వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి,కంటిలో శుక్లాలు,పోరలు ఉన్నట్లైతే వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్నచో ఈనెల 3న రేకూర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకువెళ్లి ఉచిత కంటి ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు.వారికి ఉచిత భోజన వసతి కల్పించి మరుసటి రోజున ఉచిత రవాణా సౌకర్యంతో శ్రీరాంపూర్ తీసుకురానున్నట్లు తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని,సెల్ నెంబర్,2 దుప్పట్లు,1ప్లేటు,గ్లాసు వెంట తీసుకొనిరావాలని తెలిపారు.వివరాలకు 9666693932,8374793932 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# నూతన మున్సిపల్ కమీషనర్



(లోకల్ గైడ్) మంచిర్యాల:ఈరోజు లక్షెట్టిపేట్ 1జులై మున్సిపల్ కార్యాలయం లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గారికి పూల బొకే అందించి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించిన లక్షట్టిపేట మున్సిపాలిటీ ఐదవ వార్డు అధ్యక్షులు నవాబ్ ఖాన్ పదకొండో వార్డు అధ్యక్షులు సూరం చంద్రమౌళి పదిహేనో వార్డు అధ్యక్షులు అమీర్ ఖాన్ మరియు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్ సీనియర్ నాయకులకు అన్వర్,శ్రీకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ గారికి లక్షట్ పేట కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# మహిళ మెడలో నుండి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన దొంగలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రవీంద్ర నగర్ బస్తీలోని ఓ ఇంట్లో అర్థరాత్రి దుండగులు చొరబడి ఓ మహిళ మెడలో నుండి 2తులాల బంగారు గొలుసు దొంగిలించారు.గాదం రాజేంద్ర అనే వ్యక్తి సింగరేణి సంస్థలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా కాంట్రాక్టర్ పరిధిలో పనిచేస్తు విధులు నిర్వహిస్తున్నాడు.తనకు నైట్ డ్యూటీ ఉండటం వలన తన ఇంట్లో నుండి రాత్రి10గంటలకు వెళ్లిన సమయం చూసి దొంగలు అర్ధరాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడినట్లు బాధితురాలు తెలిపింది.అతని ఇంట్లో తన తల్లి,తండ్రి,బార్య ముగ్గురు నివాసం ఉంటారు.బాదితుడి తల్లిదండ్రులు బయట పడుకుని ఉన్న సమయంలో భార్య హర్షిత తన కొడుకుతో ఇంట్లో నిద్రిస్తుంది,కాగా అర్ధరాత్రి సమయంలో దుండగులు అక్రమంగా చొరబడి ఆమె మెడలో నుండి బంగారు గొలుసు లాక్కొని దొంగలు పారిపోయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అయితే తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.ఈ మేరకు తాళ్ల గురజాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసలు సల్యూట్ టు వీర్లపల్లి శంకర్

**దాతల సహకారంతో నిర్మాణం చేపట్టిన జూనియర్ కళాశాలను మంత్రి సందర్శన**

**షాద్ నగర్ అభివృద్ధిలో మరో కీలక అడుగుఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గొప్ప దృక్పథానికి మంత్రి కితాబు**





( లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నేడు షాద్ నగర్ పట్టణ కేంద్రంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారికి సెల్యూట్...!!!ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్న శాసనసభ్యులు నేడూ మనకు అవసరం" అని పేర్కొన్నారు.ఈ కళాశాల నిర్మాణం ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యా సదుపాయాలు కల్పించనున్నట్టు భావిస్తున్నారు.

# ప్రాణం కాపాడే పోరాట యోధులను సన్మానించుకోవడం గొప్ప వరం... డివిజన్ అధ్యక్షుడు వడ్ల నారాయణ చారి...



బాన్సువాడ ప్రతినిధి.(లోకల్ గైడ్)భగవంతుడు జన్మనిస్తే ఆపద ప్రాణాపాయ సమయంలో పునర్జన్మ నిచ్చేది వైద్యుడు అని సమాచార హక్కు చట్టం 2005 బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు వడ్ల నారాయణ చారి అన్నారు. వైద్యులు అందిస్తున్న నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతి ప్రాణం కాపాడేందుకు పోరాడే యోధులను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బాన్సువాడ మండలంలోని హనుమాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను అందిస్తున్న సిబ్బంది డాక్టర్ హకీమ్, డాక్టర్ మానస, ఆయుర్వేదిక్ డాక్టర్ నద సూపర్వైజర్ లను పాపమ్మ పూలమాల వేసి, శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ హకీం మాట్లాడుతూ భగవంతుడు మనిషికి జన్మనిస్తే ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో నిస్వార్థంగా అంకితభావంగా ప్రతి ప్రాణం కాపాడేందుకు కత్తి చేతులు పట్టుకొని ప్రాణాలు కాపాడేందుకు పోరాడే యోధులు వైద్యులు అని కొనియాడారు. అది కేవలం ఆపరేషన్ కాదు భగవంతుడు ప్రాణాన్ని కాపాడేందుకు మరో అవకాశం వైద్యులకు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. వైద్యుల త్యాగం కృషి వెలకట్టలేని వారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు వద్ద నారాయణ చారి మండల అధ్యక్షుడు వడ్ల శివరాం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాంధారి నారాయణ, సిబ్బంది పండరి, రామచందర్,బిందు ఏ ఎన్ యమ్ లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం. - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని కోట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు.సోమవారం కోట్ పల్లి మండల ఎంపీడీవో లక్ష్మీనారాయణ పదివి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ సహజం అని అన్నారు.కాగా మండలంలో లక్ష్మీనారాయణ సేవలు అమోఘం అని కీర్తించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కోట్ పల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,యూత్ ప్రెసడెంట్ కొండల్ రెడ్డి, మండల్ మైనారిటీ జనరల్ సెక్రెటరీ రషీద్, యువ నాయకులు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం
## టి యు డబ్ల్యూ జే ఐ యు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:: జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధు గౌడ్ అన్నారు కొల్లాపూర్ లో టి యు డబ్ల్యూ జే ఐ జే యు తాలూకా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



జర్నలిస్టు సమస్యలు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు వంటి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా త్వరలోనే ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు సాగుతామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టి యు డబ్ల్యూ జే ఐ జి యు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఆయన అన్నారు అలాగే ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు కచ్చితంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో సత్వరమే నిర్ణయం తీసుకుని సానుకూలంగా స్పందించి ప్రతి జర్నలిస్టుకు ఆక్రియేటేషన్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల విషయంలో ఎవరూ కూడా అధైర్య పడవద్దని అర్హత కలిగిన జర్నలిస్టులను గుర్తించి త్వరలోనే మంత్రి సమక్షంలో జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అర్హత కలిగిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఆధ్వర్యంలో కృషిచేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు అందుకు ప్రతి విలేకరి సహకరించి టియుడబ్ల్యూజే ఐజేయు తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించేలా టి యు డబ్ల్యూ జే ఐజేయు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు టి యు డబ్ల్యూ జే ఐ జేయు ఆధ్వర్యంలో ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు ఈనెల 8న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేసేందుకు నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి తాలూకా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ కార్యదర్శి వెంకటస్వామి పట్టాభి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి

**ఈదుల, కిచ్చనపల్లి గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన పోలీసులు 53 కుటుంబాలకు సోలార్ విద్యుత్ దీపాల పంపిణీ**



ఆళ్లపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి):జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో మంగళవారం ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను మరియు టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదుల, కిచ్చనపల్లి గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని,అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు.అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను ఈదుల, కిచ్చనపల్లి గ్రామస్తులకు తెలియజేశారు.ఇటీవల వరుస ఎదురు కాల్పులు,అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున



గుర్తు తెలియని వ్యక్తులు,మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలియజేశారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని,క్రీడల్లో రాణించాలని తెలియజేశారు. వర్షాకాలంలో కరెంటు సమస్యలు ఏర్పడి పిల్లల చదువులకు ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో ఈదుల్ల గ్రామంలో 10 కుటుంబాలకు కిచ్చనపల్లి గ్రామంలో 43 కుటుంబాలకి సోలార్ విద్యుత్ దీపాలని అందజేసినారు.ఇట్టి కార్యక్రమంలో టేకులపల్లి సిఐ టి సురేష్,ఆళ్లపల్లి ఎస్సై ఎం.సోమేశ్వర్ మరియు టిజిఎస్పీ , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ. - హర్షం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు.



లోకల్ గైడ్/తాండూర్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు జోరందుకున్నాయి.దీంట్లో భాగంగా, పెద్దేముల్ మండల పరిధిలోని..జై రాం తాండా(ఐ)గ్రామంలో, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకుగ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి... మాజీ సర్పంచ్ మాన్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరశురాం...పలువురితో కలిసి ఇంటినిర్మాణం కోసం ముగ్గు వేసి భూమీ పూజ చేశారు.ఇదిలా ఉంటే, జూన్ 12న మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రొసిడింగ్ లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందించిన విషయం విధితమే. ఈ క్రమంలో జై రాం తండాలో ఇందిరమ్మ ఇల్లు పొందిన జమున బాయి...కుటుంబానికి, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు భూమి పూజ చేసి ముగ్గు వేశారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇల్లు మంజూరు చేసి,తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది, కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము అని లబ్ధిదారులు జమున బాయి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పరశురాం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. సురేష్, పరశురాం, రమేష్, గ్రామస్తులు మోహన్, శంకర్, శ్రీకాంత్, జయరాం, నారాయణ, శివరాం, పెంట్యా, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి రెసిడెన్షియల్ కళాశాలలో ప్రవేశం కల్పించిన ఆసరా ఫౌండేషన్ అధ్యక్షుడు హరికృష్ణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.: చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మునుగోడు కు చెందిన నిరుపేద విద్యార్థిని వరికుప్పల స్వాతి కి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశం కల్పించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మంచి మార్కులతో పూర్తి చేసి ఉన్నత చదువులకు పెట్టుబడి లేక చదివించలేని స్థితిలో ఉన్న విద్యార్థిని తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వెంటనే విద్యార్థిని ఉన్నత చదువుల కోసం అండగా నిలబడి సూర్యాపేటలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ కళాశాలలో సీటు వచ్చేలా కృషి చేసి ఆమెను కళాశాలలో అడ్మిట్ చేశానన్నారు. పేద విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు హరికృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యులు,పోస్ట్ మెన్ లను సన్మానించిన లయన్స్ క్లబ్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డాక్టర్స్,పోస్ట్ మెన్ డే సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రిలో పలువురు వైద్యులను,పోస్ట్ మెన్ ను బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డిప్యూటి సిఎంఓ డాక్టర్ ఎం మధుకుమార్,డిప్యూటి ఎం ఎస్ డాక్టర్ రాజశేఖర్ లు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో చేసిన సేవలు,నిత్యం వారు ఆసుపత్రిలో అందిస్తున్న కృషిని గుర్తిస్తు వారిని ఘనంగా సన్మానించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.అదేవిధంగా పట్టణంలో అన్నివర్గాల ప్రజలకు ప్రతి సమాచారాన్ని చేరవేస్తు తనదైన శైలిలో విధులు నిర్వహిస్తున్న పోస్ట్ మెన్ గొర్ల పోషమల్లు సేవలకు గుర్తింపుగా ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి,ప్రధాన కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజు,కోశాధికారి రాజా శ్రీధర్,సభ్యులు ఎర్ర సువర్ణ,పైడకుల రాజన్న,యాదగిరి,నర్సయ్య,జయచందర్,కజ్జం రమేష్,పోషం,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి
## యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు.ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు.అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు.అనంతరం మందనపల్లి లో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్,జూలై, ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు.అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రం నందు సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని వైద్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ



పట్టణంలోని వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినప్పటికీ తక్కువ ఖర్చుతోనే మన వైద్యులు చికిత్స అందిస్తున్నారని వైద్యులను సన్మానించుకోవడం సంతోషంగా వుందని అన్నారు. లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దాదాపు 20000 మందిని కలిసి వారికి సహాయం అందించే కార్యక్రమం ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకున్నామని వారు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని నేత్రదానం కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేస్తున్నామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేటలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, డాక్టర్ సుధీర్ కుమార్ , డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మీలా సందీప్, డాక్టర్ పటేల్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ బడుగుల యశ్వంత్, డాక్టర్ కోమిటి రామకృష్ణ డాక్టర్ మహేష్, డాక్టర్ మౌనిక రెడ్డి, డాక్టర్ బండారు సుమ, డాక్టర్ బొమ్మిడి క్రాంతిలను ఈ సందర్భంగా ఘనంగా శాలువాలతో సన్మానించి మెమెంటలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట సెక్రటరీ గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, రీజినల్ చైర్మన్ కొండ సతీష్ ,జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీ బెజగం ఫణి, ఐ హాస్పిటల్ ఛైర్మన్ దోసపాటి గోపాల్, సెక్రటరి వుప్పల రాజేంద్రప్రసాద్, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నూకల వెంకటరెడ్డి, డిస్టిక్ కోఆర్డినేటర్ బండారు రాజా, ప్రోగ్రాం కన్వీనర్ వాంకుడోతు వెంకన్న, శివరాత్రి రవి, అండెం వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

## రేషన్ సన్నబియ్యం పంపిణీపై ఆరా

## భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన

## ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ పశు వైద్యశాల సందర్శన



నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు



వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# క్రీడలు జీవితాన్నే మార్చేస్తాయి... పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:(లోకల్ గైడ్)రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు జీవితాన్ని మార్చేస్తాయన్నారు.. ఫుట్బాల్ ఎందుకు ఆడతారు ఫుట్బాల్ అంటే ఏమిటి ఫుట్బాల్ ఒక టీం గేమ్ అంటే ఆషామాషి క్రీడాకాదు. ఫుట్బాల్ టెక్నిక్ తో ఆడాల్సిన ఆట. కాబట్టి ఫుట్బాల్ ను రోజుకు నాలుగు గంటలైనా సాధన చేసినప్పుడే ఫుట్బాల్ క్రీడా అభివృద్ధి చెందుతుందన్నారు. చదువుతోపాటు క్రీడలు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 350 కోట్ల నిధులను క్రీడాభివృద్ధి కొరకు కేటాయించిందని



చెప్పారు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నారని జిల్లాలో అర్జున అవార్డు గ్రహీతలు ఉన్నారని ఆయన అన్నారు. గెలుపొందిన క్రీడాకారులు బాధపడకుండా గెలుపు కొరకు రోజు క్రీడలను సాధన చేయాలని ఆయన చెప్పారు.గెలుపొందిన విజేతలు ప్రథమ స్థానంలో రంగారెడ్డి ద్వితీయ స్థానంలో నిజామాబాద్ గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కుదురు ఫుట్బాల్ కోచ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





నిజామాబాద్, లోకల్ గైడ్ : వన మహోత్సవంలో కీలకమైన నర్సరీల నిర్వహణలో మరింతగా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఇందల్వాయి మండలం గౌరారంలో కొనసాగుతున్న నర్సరీని తనిఖీ చేశారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇళ్ల వద్ద నాటే మొక్కలను, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఉద్దేశించిన మొక్కలను వేరువేరుగా విభజిస్తూ పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సీజన్ వన మహోత్సవం కోసం ఇప్పటి నుండి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి తన వెంట ఉన్న ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 32 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ తెలుపగా, 29 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 7 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, మూడు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు ఉన్నారు.

# ఘనంగా చార్టర్ అకౌంటెంట్ దినోత్సవం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)లాభనష్టాలు లెక్కలు కట్టి ఆదాయ వ్యయాలను సరిచూసి ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడిపించే వాడే ఛార్టర్డ్ అకౌండెంట్ అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి107ఏ జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ కె సంతోష్ కుమార్ అన్నారు.మంగళవారం జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తాండూర్ మండలానికి చెందిన చార్టర్ అకౌంటెంట్ సౌందర్యను క్లబ్ సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి,పండ్ల మొక్కలు అందజేసారు.ఈ కార్యక్రమంలో తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు మైలారం మధుసూదన్,ప్రధాన కార్యదర్శి కెసిజిఎఫ్ కాసనగొట్టు మనికృష్ణ,కోశాధికారి రాచకొండ మహేష్,మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్,ఊటూరి నరేష్,కొంకుముట్టి సాహితి తదితరులు పాల్గొన్నారు.ఘనంగా వైద్యుల దినోత్సవం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్ సింగ్ ను క్లబ్ సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి,పండ్లు,పూల మొక్కలు అందజేశారు.సమాజంలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరిని కాపాడే తత్వం గల వైద్యులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రముఖ వైద్యులు భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిదిష చంద్ర రాయ్ పుట్టినరోజు,వర్ధంతి సందర్భంగా వైద్యులను గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిల్వర్ స్టార్,కెసిజిఎఫ్ పాత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ



నిజామాబాద్, లోకల్ గైడ్ : రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న తోడ్పాటును అర్హులైన మైనార్టీ మహిళలు వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ను కోరారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్



అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా ప్రాంతాల్లో ముస్లిం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాలలో తగు సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థలలో సదుపాయాలు మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. మైనార్టీలు వివక్షకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మైనారిటీ వర్గాల నుంచి కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ భేటీలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత శక్తి "ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి' ' షార్ట్ ఫిలిం ను అభినందించిన పోలీసు అధికారులు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్,: నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సారథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ విస్తృతంగా, విరాటమైన కార్యాచరణను కొనసాగిస్తోంది."గంజాయి రహిత నల్గొండ జిల్లా"గా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, మరియు ప్రజలలో మన్నించదగిన చైతన్యాన్ని తీసుకువస్తున్నామంటే, దానికి కారణం నల్గొండ పోలీసు విభాగం చూపిస్తున్న కట్టుదిట్టమైన కృషి అని పలువురు ప్రశంసిస్తున్నారు. నల్లగొండ పోలీసులు తమ సామాజిక బాధ్యతను కళ, అవగాహన, చట్టపరమైన చర్యలతో కలిపి తీసుకెళ్తున్న విధానం, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. అదే విధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు



నాశనమవుతుందని హెచ్చరిస్తూ, అవగాహన సృష్టించేందుకు నల్లమల రాగం బృందం రూపొందించిన "ఒరేయ్ సంజయ్ బంజేయ్ రా గంజాయి" అనే పాట రూపంలోని షార్ట్ ఫిలిం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సృజనాత్మక ప్రయత్నాన్ని నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి స్వయంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఇలాంటి పాటల ద్వారా యువతలో చైతన్యం పెంచటం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా నిలుస్తుంది. నల్లమల రాగం బృందానికి నా శుభాకాంక్షలు," అని చెప్పారు.అదే విధంగా, నల్గొండ వన్ టౌన్ సిఐ శ్రీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,"సమాజంలో మార్పు తెచ్చే శక్తి యువత చేతిలో ఉంది. ఇటువంటి చైతన్యదాయక కార్యక్రమాలలో యువత ముందుంటేనే ఒక మత్తు-రహిత భవిష్యత్తు సాధ్యమవుతుంది," అని అభిప్రాయపడ్డారు.ఇలాంటి కళాత్మక విన్యాసాలు మానవ విలువలను చాటడమే కాకుండా, యువతను మేల్కొలిపే శక్తిగా మారతాయి. నల్లగొండ యువత ఈ ప్రయోగంతో సమాజానికి ఒక గొప్ప సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మహేష్ డైరెక్టర్ శివరాం , లింగస్వామి బ్లైండ్ సింగర్ మాల శ్రీ , అనిత ,కొంగరి రమేష్, రాము, కురుమయ్య ,యాదయ్య, తిరుపతయ్య ,జంగయ్య ,కోటేష్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు రాజు, రాము, సంకటి వీరేశం, యోగి సేవా భారతి సభ్యులు శిరీష్ కుమార్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా వైద్యాధికారి డి ఎం హెచ్ ఓ లలితా దేవి నియామకం



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:వికారాబాద్ జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కె. లలితా దేవి గారు విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి విరమణ పొందడం వల్ల రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ హనుమకొండ జిల్లాలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (డిటిటి) గా పనిచేస్తున్న డాక్టర్ లలితా దేవి గారిని వికారాబాద్ జిల్లా నూతన డి ఎం హెచ్ ఓ గా నియమించడం జరిగినది. విధులలో చేరిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ అడిషనల్ కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ లను కలవడం జరిగినది అన్నారు.

# భూసేకరణ ప్రక్రియలో జాప్యానికి తావు ఉండొద్దు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు.



ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలని సూచించారు. బోధన్ - బాసర్ - భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జానకంపేట - బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ - నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్ యూ బీ నిర్మాణం, మేడ్చల్ నుండి ముధ్కేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, ఎస్సారెస్పీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి





కామారెడ్డి ,లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళ వారం తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించారు. తాడ్వాయి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణం పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నాణ్యతను పాటిస్తూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని, రెవిన్యూ అధికారులతో సమన్వయము చేసుకుంటూ ఉచిత ఇసుక సరఫరా కు ఇబ్బంది కలుగ కుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్,మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

### రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ ఎఫ్ టి యు వై గీత వికారాబాద్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగా చి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయచారణ జరిపించాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై గీత డిమాండ్ చేస్తూ. ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని ఐ ఎఫ్ టి యు అభిప్రాయపడుతుంది. మరణించిన క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లిస్తూ కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వాలని, తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం మరియు ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు( కార్మికులు) సంపూర్ణంగా కోరుకునే వరకు అందించాలని డిమాండ్ చేశారు.

## మృతి చెందిన వారిని కుటుంబానికి పరామర్శించిన సంఘం నాయకులు






వనపర్తి లోకల్ గైడ్,: వనపర్తి పట్టణ పీర్లగుట్ట లో మానజి పేట చంద్రమ్మ అంతక్రియలు లో సంఘం సభ్యులు వనపర్తి జిల్లా రజక సంఘం గౌరవ అధ్యక్షులు తేనెటీ ఆంజనేయులు వనపర్తి జిల్లా రజక సంఘం సహాయ కార్యదర్శి దాసరాజు మహేష్ వనపర్తి టౌన్ రజక సంఘం మాజీ కార్యదర్శి డి.శ్రీనివాసులు చిన్న శ్రీను పీర్లగుట్ట భీముడు కంచరపల్లి అంజి టౌన్ రజక సంఘం ఉపాధ్యక్షులు పరశురామ్ వనపర్తి పట్టణ రజక జనసేవ సంఘం అధ్యక్షులు కరాటే శేఖర్ పాల్గొన్నారు.రోడ్డు పక్కనే ఉన్న పిచ్చి మొక్కలను సొంతం ఖర్చుతో శుభ్రం చేయించిను-ప్రజా నాయకుడు వజ్రాల రమేష్వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వార్డులో బండారు నగర్ లో రోడ్లపై ఉన్న చెత్తాచెదారం పిచ్చి మొక్కలను మంగళవారం ప్రజా నాయకులు, ప్రజా సేవకులు వజ్రాల రమేష్ తన సొంత ఖర్చులతో జెసిపితో శుభ్రం చేయించారు.

## అంగన్వాడీ కేంద్రం సందర్శన



కామారెడ్డి,లోకల్ గైడ్ : తాడ్వాయి మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రమును మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికహరం గురించి తెలుసుకొని , చిన్నారులకు గర్భిణీ స్త్రీ లకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఇవో , మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## సొంత నిధులతో ఆలయాలు నిర్మిస్తున్న -ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొడకంచి అంగన్వాడి కేంద్రానికి లక్ష రూపాయలు, జిన్నారం ఎస్టీ గురుకుల పాఠశాల మౌలిక వసతులకు 87 వేల రూపాయలు. కొర్లకుంట చిత్తారమ్మ ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం.త్వరలోనే 28 లక్షల రూపాయల సొంత నిధులతో చిత్తారమ్మ ఆలయ పనులు పూర్తి చేస్తామని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా, మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పఠాన్ చేరు లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తు న్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కొడకంచి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఆగస్టు నెలలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థుల కొరకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదిని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ,వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.స్థానిక ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని,పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు,వంటశాల,తరగతి గదులను పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని,ఆహారం



తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుకు సంబంధిత ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకోవడంతో పాటు వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం,ఇతర వివరాలు తెలుసుకున్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని,లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు.నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని,బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలు,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనాలు చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం ఆహారం అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.మిషన్ భగీరథ పథకంలో అందిస్తున్న త్రాగునీరు సరిగా రావడం లేదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నీటిని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి నీటిని పరీక్షించి ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎత్తు,బరువు,కొలతలు స్వయంగా పరిశీలించారు.విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని,శారీరక,మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం,అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం టేకులపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు.బెల్లంపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల తహశిల్దార్ శ్రావణ్ కుమార్,ఎపిఓ,సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే సమాజంలో గౌరవం పేద విద్యార్థులకు 2 లక్షల విలువగల బ్యాగులు, పుస్తకాలు వితరణ

### మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ



లోకల్ గైడ్: ఖమ్మం : చదువు ద్వారానే సమాజంలో గౌరవం వస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 180 మంది విద్యార్థులకు మంగళవారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ పేద విద్యార్థులకు వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.



## ప్రాథమిక పాఠశాల సందర్శన



కామారెడ్డి,లోకల్ గైడ్ : తాడ్వాయి మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు . విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించారు. వంటగదిని పరిశీలించి వంటగది పరిసరాల ను శుభ్రంగా ఉంచి మెనూ ప్రకారం నాణ్యతగా మధ్యాహ్న భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఇవో , మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## రామాయంపేటలో రూ 10 లక్షలతో సిసి రోడ్ పనులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శంకుస్థాపన




సిద్దిపేట, లోకల్ గైడ్,: మెదక్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళ వారం రామాయంపేట పట్టణంలో బస్ స్టాండ్ నుండి ఎం ఆర్ఓ కార్యాలయం వరకు రూ 10 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ పనులకు ఆయన భూమి పూజ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ...త్వరలోనే ఈ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తానని ఆయన చెప్పారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ విజయకుమార్ కు ఘన సన్మానం



లోకల్ గైడ్ అశ్వారావుపేట : డాక్టర్స్ డే సందర్భంగా అశ్వారావుపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ విజయ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ అశ్వారావుపేట పరిసర ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో విశిష్టమైన సేవలు అందిస్తూ డాక్టర్ విజయ్ కుమార్ ప్రజల ఆదరాభిమానాలను చూరగున్నారని, ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం విజయకుమార్ వైద్య సేవలను గుర్తించి బెస్ట్ డాక్టర్ అవార్డు కూడా ప్రదానం చేయడం జరిగిందని, ఇటువంటి డాక్టర్ మన ప్రాంతంలో ఉండటం గర్వకారణం అని విజయ్ కుమార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు లాయర్ నరేంద్ర, గౌతమి స్కూల్ కరస్పాండెంట్ చలపతిరావు, కోటగిరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి,లోకల్ గైడ్ : తాడ్వాయి హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు .పాఠశాలలోని తరగతి గదులను తిరిగి విద్యార్థుల బోధన సామర్థ్యము పరిశీలించారు . 9 వ తరగతిలో విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో మెలకువలను నేర్పించారు . ప్రతీ విద్యార్థి సబ్జెక్ట్ ను అర్థం చేసుకునేలా సులభ పద్ధతిలో పాఠాలు చెప్పాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతీ రోజు విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ప్రతి రోజు వేడి వేడి ఆహారాన్ని ఫ్రెష్ గా వండి మధ్యాహన భోజనాన్ని వడ్డించాలని ప్రధానోపాధ్యాయున్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యా సంస్థలలో పారిశుద్ధ చర్యలు తీసుకొనవలెనని పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఇవో , మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## బీజేపీని రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మారుసా




**అమరావతి,:** బీజేపీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా చేసేలా పని చేస్తాను అని ఏపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను చేపట్టిన పీవీఎన్ మాధవ్ అన్నారు. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో కూటమి అజెండాతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఈరోజు స్వీకరించారు. ఈ పదవికి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలను రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాధవ్‌కు అప్పగించారు. బీజేపీ ఏపీ అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించిన అనంతరం పీవీఎన్ మాధవ్ మాట్లాడారు. 'నేను రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్నాను. పార్టీ, తను వేరు కాకుండా మా నాన్నగారు పని చేశారు. అత్యంత సాధారణంగా పని చేస్తున్న ప్రతీ కార్యకర్త పర్యటన ద్వారా కార్యక్రమాలు చేస్తారు. పదవి ఒక బాధ్యత అని సంఘంలో నేర్పించారు. బీజేపీని రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా చేసేలా పని చేస్తాను. ఆర్ఎస్ఎస్ ప్రారంభం అయ్యి 100 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం 2025. ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం 2025. 2025లో అధ్యక్షుడిగా నేను బాధ్యతలు తీసుకోవడం నాకు ఆనందదాయకం. బాషా మధ్యమాన్ని రద్దు చేసి గత ప్రభుత్వం కళంకాన్ని తెచ్చింది. తెలుగును శాసన భాషగా తయారు చేసేలా పని చేస్తాం. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో కూటమి అజెండాతో ముందుకు వెళ్ళాలి. యోగాంధ్రను ముందుకు తీసుకువెళ్ళాలి' అని మాధవ్ అన్నారు.

## టీబీజేపీ అధ్యక్షుడిగా రామచందర్‌రావు.. అధికారికంగా ప్రకటన



**హైదరాబాద్, :** తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, ఏబీవీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఎంపికయ్యారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆయన పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మన్నెగూడలో జరిగిన సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వేదిక వద్ద ర్యాలీగా వచ్చిన నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ విజయాలను మరింత పటిష్టం చేస్తారన్న ఆశాభావం వ్యక్తమయ్యింది. ఇక ఆంధ్రప్రదేశ్ బీజేపీలోనూ మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం ఎంపిక చేసింది. మాధవ్ గతంలో శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సేవలందించగా, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలలోనూ ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ నిర్ణయాలతో రెండు రాష్ట్రాల్లో పార్టీకి కొత్త జోష్ వచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## అలా చేస్తేనే మంచి లీడర్‌గా ఎదుగుతారు..
## యువతకు వైఎస్ జగన్ దిశానిర్దేశం!



**అమరావతి,:** రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఏనాడూ రాజీ పడలేదు అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా.. వైసీపీలో విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశామన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని, పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం అని, సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం ప్రతినిధులతో జగన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, యూత్ వింగ్ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. యువతకు తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై జగన్ దిశానిర్దేశం చేశారు. 'ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశం. పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే. పార్టీ పెట్టిన కొత్తలో నేను, మా అమ్మ మాత్రమే ఉన్నాం. నామీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు నాతో వచ్చారు. నా ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది. ఎన్నికష్టాలు వచ్చినా విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదు. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ నాకు వచ్చింది. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ మనవైపు చూసే పరిస్థితి. దాన్ని జీర్ణించుకోలేక మనమీద పగబట్టారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే.. వాళ్లందరి చేతా రాజీనామా చేయించాను. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. 2014లో 67 మందితో గెలిచాం. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారు' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రజలకు అందుబాటులో ఉండడం అన్నది చాలా ముఖ్యం. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు తోడుగా నిలబడాలి. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం. ఇవి చేయగలిగితే లీడర్‌గా ఎదుగుతారు. యూత్ వింగ్‌లో ఉన్న వారు ప్రభావంతంగా పనిచేయాలి. రాజకీయంగా ఎదగడం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని రాజకీయంగా పెంచడం నా చేతుల్లో ఉంది. పెరగాలంటే మీరు కష్టపడాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయండి. సమర్థత ఉన్న వారిని పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురండి. పార్టీని వ్యవస్థీకృతంగా బలోపేతం చేయాలి. మీ పనితీరును మీరు ఎప్పటికప్పుడు మీరే మదింపు చేసుకోండి. జోన్ల వారీగా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెశిడెంట్లను కూడా పెడుతున్నాం. ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన యువకులు దీనికి ఉంటారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలోకి రావాలి. వాస్తవాలను చెప్పడానికి ఇది ఒక ఆయుధం. అన్యాయాలను, అక్రమాలను ఈ మాధ్యమం ద్వారా వెలుగులోకి తీసుకు రావాలి. ప్రజలందరి దృష్టికి ఈ సమాచారాన్ని చేరవేయాలి. ఎవరికి ఏ అన్యాయం జరిగినా సమాజం దృష్టికి తీసుకు రావాలి' అని మాజీ సీఎం జగన్ యువతకు చెప్పారు.

## వాతావరణంలో మార్పులు..
## గన్నవరంలో చంద్రబాబు హెలికాప్టర్ ల్యాండ్



**అమరావతి,:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఆగిపోయింది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు ఈ రోజు ఉదయం బయలు దేరారు. కానీ వాతావరణం అనుకూలించక గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ల్యాండ్ అయింది సీఎం హెలికాప్టర్. ప్రత్యేక విమానంలో రాజమండ్రికి వెళ్లి అక్కడ నుంచి షెడ్యూల్ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించేందుకు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఈ రోజు పర్యటించనున్నారు సీఎం చంద్రబాబు. ఏపీలో పింఛన్లను ఇంటికే వెళ్లి ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటింటికే వెళ్లి పింఛన్లు ఇచ్చే కార్యక్రమంలో చంద్రబాబు, ఇతర మంత్రులు కూడా పాల్గొంటున్నారు. చంద్రబాబు వెళ్లిన ప్రతి ఇంటికి ఏదో ఒక హామీలు కూడా ఇస్తున్నారు. మరి ఈ సారి ఎవరి ఇంటికి వెళ్తారు, ఎలాంటి హామీలు ఇస్తారనేది తెలియాల్సి ఉంది.

### అగ్ని-5 క్షిపణిని బంకర్ బస్టర్ బాంబుగా మార్చబోతున్న డీఆర్‌డీవో
### 7,500 కేజీల బాంబును మోసుకెళ్లేలా తయారీ
### మ్యాక్20 స్పీడ్‌తో దూసుకెళ్లేలా డిజైన్
### అభివృద్ధి దశలో రెండు వేరియంట్లు

# వచ్చేస్తోంది మన బాహుబలి



న్యూఢిల్లీ: ఇరాన్‌లోని ఫోర్డో భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారాలపై అమెరికా వేల కేజీల బరువైన బంకర్ బస్టర్ బాంబులను పడేసి విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో తమ అమ్ముల పొదిలోనూ అలాంటి బాహుబలి బాంబులు ఆత్యావశ్యకమని భారత సైన్యం భావించింది. అనుకున్నదే తడవుగా ఆ దిశగా రంగం సిద్ధంచేసిందని వార్తలొచ్చాయి. ఈ వార్తలను నిజం చేస్తూ భారత రక్షణ, పరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఒక కొత్త విషయాన్ని ప్రకటించింది. అత్యంత శక్తివంతమైన అగ్ని-5 ఖండాంతర క్షిపణికి బంకర్ బస్టర్ బాంబును మోసే సామర్థ్యాన్ని ఆపాదిస్తూ మిస్సైల్‌ను మరింత ఆధునీకరిస్తున్నట్లు డీఆర్‌డీఓ ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ వేళ పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని భూగర్భ అణుకేంద్రంపై భారత వాయుసేన బాంబులు పడేసిందన్న వార్తల నడుమ అధునాతన బంకర్ బస్టర్ బాంబు తయారీకి ఏర్పాట్లు జరుగుతుండటం విశేషం.

### ఏకంగా 100 మీటర్లు నేలలోకి చొచ్చుకుపోయేలా..

అగ్ని-5 ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్‌కు అత్యంత బరువైన వార్‌హెడ్‌ను మోసుకెళ్లేలా మార్పులు చేయబోతున్నట్లు డీఆర్‌డీవో తెలిపింది. తొలుత రెండు వేరియంట్లలో ఈ కొత్త మిస్సైల్‌ను తయారుచేస్తారు. ఆకాశం నుంచి లక్ష్యంమీదకు జారవిడిచాక అది నేలలో ఏకంగా 100 మీటర్ల లోతు వరకు చొచ్చుకుపోయేలా డిజైన్ చేస్తున్నారు. అవసరమైతే శత్రు భూగర్భ అణుకేంద్రాలను భూస్థాపితం చేయాల్సిందేనని ఇరాన్-అమెరికా ఉదంతం నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని భారత్ తలపోస్తోంది. అందులో భాగంగానే బంకర్ బస్టర్ బాంబులతో సంప్రదాయక క్షిపణులను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నట్లు సంస్థ వివరించింది. సాధారణంగా అగ్ని-5 క్షిపణి గరిష్టంగా 5,000 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేధిస్తుంది. దూరం కంటే కూడా అత్యంత బరువును మోయగలిగేలా కొత్తవేరియంట్‌లను సిద్ధంచేస్తున్నారు. తొలి దశలో గరిష్టంగా 7,500 కేజీల బరువైన బంకర్ బస్టర్ బాంబును దీనిని అమర్చుతారు. పేలిపోవడానికి ముందు నేలలోకి గరిష్ట లోతులోకి చొచ్చుకుని పోయేలా కొత్తతరహా మెకానిజంతో దీనిని సిద్ధంచేస్తున్నారు.

### తక్కువ ఖర్చులో పని పూర్తయ్యేలా..

అమెరికా ప్రయోగించిన భారీ బాంబులను క్షిపణు లు మోసుకెళ్లలేవు. వాటిని మోసేందుకు, లక్ష్యంపై జారవిడిచేందుకు ప్రత్యేకంగా స్టెల్త్ రకంగా నార్త్‌రోప్ బీ-2 స్పిరిట్ బాంబర్‌లను అమెరికా సమకూర్చుకుంది. ఒక్కో స్పిరిట్ బాంబర్ విమానం ఖరీదు వేల కోట్ల రూపాయలు. ఇదంతా భారీ ఖర్చుతో కూడిన వ్యవహారం. దీనిని ప్రత్యామ్నాయంగా క్షిపణికి అమర్చి దాని ద్వారా బంకర్ బస్టర్ బాంబును రణక్షేత్రంలో పడేయాలని భారత్ భావిస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే తన అమ్ములపొదిలో ఉన్న అగ్ని-5ను ఈ కార్యం కోసం డీఆర్‌డీఓ ఎంచుకుంది.

### ఒకటి భూతలంపై.. మరోటి భూగర్భంలో..

రెండు వేరియంట్లలో ఒకటి భూతలం మీది లక్ష్యాలను ఛేధిస్తుంది. ఇది నేలలోకి చొచ్చుకుపోదు. కేవలం భవన నిర్మాణాల వంటి కట్టడాలనే నామరూపాల్లేకుండా పేల్చేస్తుంది. మరో రకం నేలలోకి చొచ్చుకెళ్లిన తర్వాతే పేలుతుంది. రెండు వేరియంట్లు గరిష్టంగా 8,000 కేజీల బాంబును మోసుకెళ్లేలా సిద్ధంచేయాలని భావిస్తున్నారు. ఈ బాంబు అందుబాటులోకి వస్తే ఇంతటి వేలకేజీల బరువైన బంకర్‌బస్టర్ బాంబులున్న దేశాల సరసన భారత్ నిలుస్తుంది. శత్రువుల కమాండ్-కంట్రోల్ సెంటర్లు, క్షిపణి నిల్వ కేంద్రాలు, సైనిక స్థావరాలపై ఈ బాంబులను ప్రయోగించనున్నారు. ఎప్పటికప్పుడు శత్రుత్వాన్ని పెంచుకుంటూ పక్కలో బల్లెంలా తయారైన పాకిస్తాన్, చైనాలను నిలువరించాలన్నా, వాటి సైనిక సామర్థ్యాన్ని దెబ్బకొట్టాలన్నా భారత్‌కు ఇలాంటి భారీ బాంబుల అవసరం ఎంతైనా ఉందని డీఆర్‌డీఓ పేర్కొంది.

### హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా...

ఎంత వేగంగా కిందకు పడితే అంతటి పెను వినాశనం సాధ్యమవుతుంది. అందుకే అత్యధిక హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా ఈ రెండు వేరియంట్లను తయారుచేస్తున్నారు. భూతల లక్ష్యాలను ఛేధించే వేరియంట్ మ్యాక్8 వేగంతో, భూగర్భ లక్ష్యాలను ఛిద్రంచేసే వేరియంట్ మ్యాక్20 వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారు.

### బంకర్ బస్టర్

ఉపయోగాలేంటి?సైనిక బంకర్లు, క్షిపణి స్థావరాలు, భూగర్భ ఆయుధాగారాలు, భూగర్భ యురేనియం శుద్ధి కార్మాగారాలను భూస్థాపితం చేయాలంటే బంకర్ బస్టర్ బాంబుతోనే సాధ్యం. జీపీఎస్ ట్రాకింగ్, అతి వేగం, భారీ బరువు దీని ప్రత్యేకతలు. నేలపై పడగానే పేలకుండా నిర్దేశిత లక్ష్యం చేరుకునేదాకా నేలకు రంధ్రంచేసుకుంటూ లోపలికి వెళ్తుంది. ఈ క్రమంలో బాంబు పాడైపోకుండా బయటివైపు పటిష్టమైన ఉక్కు కవచం దీనిని రక్షణంగా ఉంటుంది. యుద్ధక్షేత్రంలో పోరాడే సైనికులు, యుద్ధట్యాంక్‌లు, డ్రోన్లకు దిశానిర్దేశం చేసే సైన్యాధికారులు భూగర్భంలో ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సురక్షితంగా ఉంటారు. ఈ కంట్రోల్ సెంటర్‌ను నాశనంచేస్తే రణక్షేత్రంలోని బలగాలకు సరైన దిశానిర్దేశం కరువవుతుంది. దీంతో ఆ శత్రుబలగాలను నిలువరించడం భారత బలగాలకు తేలిక అవుతుంది. శత్రువులు ప్రయోగించే కొన్ని రకాల బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు పాక్షిక భూగర్భ లాంఛర్ నుంచే దూసుకొస్తాయి. వీటిని భూస్థాపితం చేయాల న్నా బంకర్‌బస్టర్‌లు అవసరమే.

# ఆర్థిక వ్యవస్థకు జిఎస్‌టి వెన్నుదన్ను




వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) భారత దేశపు పన్ను సంస్కరణల చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపు. ప్రతి సంవత్సరం జులై మొదటి తేదీని వస్తు సేవల పన్ను దినోత్సవంగా దేశంలో పాటిస్తున్నారు. ఇది కేవలం ఒక పన్ను విధానం ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఓ సుస్థిర మార్గాన్ని ఏర్పరిచిన ఘట్టం. దేశవ్యాప్తంగా పన్నుల పరంగా అనేక మోడళ్ల మధ్య జరుగుతున్న గందరగోళానికి ముగింపు పలికిన మలుపు. వస్తు సేవల పన్ను అమలుకు దారితీసిన అవసరాలు ఎన్నో. కొంతకాలం క్రితమే మన దేశంలో విక్రయపు పన్ను, ఎక్సైజ్ సుంకం, సేవలపై పన్ను, రాష్ట్రాల మధ్య వ్యాపార లావాదేవీలపై వేర్వేరు పన్నులు, ప్రవేశపు పన్ను వంటి అనేక రకాల పన్నులు అమలులో ఉండేవి. రాష్ట్రానికి ఒక విధానం, మరో రాష్ట్రానికి మరో విధానంతో వ్యాపార రంగం సంక్లిష్టతలతో కొట్టుమిట్టాడేది. దీని ప్రభావంగా దేశ వ్యాప్తంగా సమగ్ర వ్యాపార వాతావరణం ఏర్పడలేకపోయింది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ఒకే విధమైన పన్ను విధానాన్ని రూపొందించారు. దీని ఫలితంగా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి వచ్చింది. దీనివల్ల పన్నుల వ్యవస్థ సరళతరం అయింది. వ్యాపారులు పన్నుల వివరాలు సమర్పించడంలో నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించటం ప్రారంభించారు. ఈ పన్ను విధానం మూడు భాగాలుగా విభజించబడింది. తయారీదారునుండి తుది వినియోగదారుని వరకు ప్రతి దశలో విధించబడే పన్నును తక్షణమే ముందుగానే చెల్లించిన పన్నుతో సమన్వయం చేసుకునే అవకాశం కల్పించబడింది. దాని వల్ల ఒకే వస్తువుపై పన్ను మీద పన్ను విధించే పరిస్థితి లేకుండాపోయింది. ఈ విధానంలో కేంద్రానికి ఒక భాగం, రాష్ట్రానికి మరో భాగం లభించేలా పన్ను వసూలు జరుగుతుంది. అంతర్రాష్ట్ర వ్యాపార లావాదేవీలపై ప్రత్యేకంగా మరో విధానంలో వసూలు జరుగుతుంది. దీనివల్ల రాష్ట్రాల మధ్య వస్తువుల రవాణా సులభతరమైంది. వాణిజ్యానికి ఆటంకాలు తొలగిపోయాయి. ప్రస్తుతం ఈ పన్ను విధానం నాలుగు ప్రధాన శ్రేణులుగా విభజించ బడింది. అవసరమైన నిత్యావసర వస్తువులకు తక్కువ శాతం, విలాస వస్తువులకు ఎక్కువ శాతం విధించబడుతున్నాయి. దీనివల్ల సామాన్యులపై భారం తగ్గించబడి, విలాస వస్తువుల వినియోగంపై నియంత్రణ సాధించబడుతోంది. ఈ పన్ను విధానం ప్రారంభం తరువాత ప్రభుత్వ ఆదాయ వనరులు గణనీయంగా పెరిగాయి. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో పన్ను ద్వారా వచ్చిన ఆదాయం 22.08 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఉండటం గమనించదగినది. ఇది పాలనా సామర్థ్యాన్ని సూచించడమే కాదు, పన్ను చెల్లింపులో పారదర్శకతను, ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, దీనిలో కొన్ని సవాళ్లు ఇప్పటికీ ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారులు ఈ పద్ధతిలో పూర్తిగా స్థిరపడలేకపోతున్నారు. పన్ను వేదికపై సాంకేతిక సమస్యలు, ఖాతాల సర్దుబాటు లోపాలు, ఎంటరైన పన్ను మొత్తాన్ని తిరిగి వాడుకునే అవకాశాలపై చిక్కులు, తరచూ మారే నిబంధనలు వీటన్నీ వ్యవస్థపై కొంత అస్పష్టత కలిగిస్తున్నాయి. వస్తు సేవల పన్ను దినోత్సవం అనేది ఈ విధానంపై ప్రజలలో అవగాహన పెంపు, ప్రయోజనాలపై చర్చలు, విధాన బలాలపై మద్దతు, లోపాలపై పరిష్కారాలకు మార్గదర్శనం చేసే సందర్భంగా పరిగణించాలి.కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు, పరిశ్రమల సంఘాలు, వాణిజ్య మండలాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించడం ప్రాశస్త్యం. ఈ విధానం ద్వారా దేశీయ పెట్టుబడులే కాకుండా, విదేశీ పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడింది. వ్యాపారానికి అనువైన విధానంగా దీన్ని అంతర్జాతీయంగా గుర్తిస్తున్నారు. మొత్తంగా ఇది కేవలం పన్ను విధానం కాదని, దేశఆర్థిక సమీకరణకు ఒక నూతన దిశనిచ్చిన మార్గదర్శకంగా నిలుస్తున్నది. పన్ను చెల్లింపు దారులు, వ్యాపారులు, పాలకులు, ప్రజలందరూ ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

# అక్షరాలకు 'దాసు'డు.. ఈ పాత్రికేయ ధీరుడు!




'పొలాలనన్నీ హలాల దున్ని ఇలాతలంలో హేమం పిండగ' అంటాడు శ్రీశ్రీ. ప్రఖ్యాత జర్నలిస్టు దాసు కృష్ణమూర్తి కూడా అలాంటి సేద్యమే చేస్తున్నారు. కాకపోతే, ఆయన చేస్తున్న సేద్యం హలంతో కాదు, కలంతో! పండిస్తున్నది మాత్రం అచ్చంగా మేలిమి బంగారమే! ఏడు దశాబ్దాలుగా పాత్రికేయుడిగా అక్షర సేద్యం చేస్తున్న ఈ 'దాసు'డు నేడు వందో పుట్టినరోజు జరుపుకుంటున్నారు! ఆయనని చూస్తే, వృద్ధాప్యం శరీరానికే తప్ప మనసుకి కాదని అనిపిస్తుంది. ఆలోచనలు ఆగిపోయినవాడే అసలైన వృద్ధుడని నిక్కచ్చిగా చెప్పే ఈ కృష్ణమూర్తి, ఇంత లేటు వయసులోనూ ఘాటైన రచనా వ్యాసంగంలో మునిగి తేలుతున్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. చెవులు అంతగా వినిపించవు. కళ్లు అంతగా కనిపించవు. కానీ, ఆయన మనసు, మెదడు నిత్యనూతన యవ్వనంతో, నిండైన నదీప్రవాహంలా ఆలోచనలతో కళకళలాడుతూ ఉంటాయి. గత పాతికేళ్లుగా అమెరికాలో ఉంటున్న ఈ పెద్దాయన మనసు మాత్రం ఇక్కడ మన చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. పేరుకు ఇంగ్లీషు జర్నలిస్టే అయినా, తన మస్తిష్కం తెలుగు భాషా సౌరభాలతో సదా గుబాళిస్తూ ఉంటుంది. ఇదంతా ఆ బడా జర్నలిస్టు దాసు కృష్ణమూర్తి గురించి విడమరచి చెప్పేందుకు చేస్తున్న ఓ చిరు యత్నమని ఈపాటికే మీకు అర్థమై ఉంటుంది! ఇప్పటి తరాలకు అంతగా తెలియకపోవచ్చుగానీ, ఆయన పేరు చెబితే ఒకప్పటి జర్నలిస్టులు 'అబ్బో, చాలా గొప్పవాడు' అంటూ తలలూపడం పరిపాటి. ఒక్క మాటలో చెప్పాలంటే దాసు కృష్ణమూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి. పాత్రికేయుడే కాదు, కథకుడు, అనువాదకుడు, సంకలన రచయిత, వ్యాఖ్యాత కూడా. బెజవాడలో పుట్టి పెరిగిన కృష్ణమూర్తి బొంబాయి యూనివర్శిటీలో ఎల్ఎల్‌బి చేశారు. ఎందుకనో న్యాయవాదిగా కొనసాగేందుకు ఇచ్చగించక, నేరుగా హైదరాబాద్ వచ్చేశారు. ఏం చేద్దామా అని ఆలోచిస్తుంటే, అప్పుడే (1954-55) ఉస్మానియా వర్శిటీ వారు జర్నలిజంలో డిప్లొమో కోర్సు మొదలుపెట్టడంతో, మరో ఆలోచన లేకుండా అందులో చేరిపోయారు. అలా, ఉస్మానియాలో జర్నలిజం తొలి బ్యాచ్ విద్యార్థిగా చేరి, టాపర్‌గా నిలిచారు. (జర్నలిజంపై మక్కువ ఆయనతోనే ఆగిపోలేదు. ఆయననుంచి స్ఫూర్తి పొందిన ఆయన సోదరుడు దాసు కేశవరావు కూడా చిరకాలం పాత్రికేయ వృత్తిలో కొనసాగారు. 'ది హిందూ' రెసిడెంట్ ఎడిటర్‌గా పదవీ విరమణ చేసిన కేశవరావు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పాత్రికేయ సహచరులకు చిరపరిచితులే) డిప్లొమో చేతబట్టుకుని బయటకొచ్చిన తరువాత కృష్ణమూర్తి వృత్తి జీవితం హైదరాబాద్- అహ్మదాబాద్- ఢిల్లీ నగరాల మధ్య కొనసాగింది. ఈ ప్రయాణంలో ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్, పేట్రియాట్, టైమ్స్ ఆఫ్ ఇండియా, డెక్కన్ క్రానికల్ వంటి పత్రికల్లో పనిచేశారు. అయితే, ఎక్కడ పనిచేసినా రిపోర్టింగ్‌ను కాదని డెస్క్ వర్క్‌నే ఎంచుకునేవారు. వార్తా రచనలోనే కాదు, వార్తా కథనాలకు శీర్షికలు పెట్టడంలోనూ, పేజీ లే- అవుట్ లోనూ ఆయనది అందె వేసిన చెయ్యి. జర్నలిస్టుగా రిటైరయ్యాక, ఆల్ ఇండియా రేడియో, ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసి), యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్, భారతీయ విద్యాభవన్ వంటి సంస్థలకు తన సేవలు అందించారు. భార్యా వియోగం అనంతరం పాతికేళ్ల క్రితం తన 75 ఏళ్ల వయసులో ఒక్కగానొక్క కూతురు (తామ్రపర్ణి దాసు.. ఆమె కూడా సుప్రసిద్ధ రచయిత్రే) వద్దకు వెళ్లిపోయిన కృష్ణమూర్తి, దేశం కాని దేశంలో ఉన్నా, అక్షర సేద్యాన్ని మాత్రం ఆపలేదు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను, తెలుగు కథలను ఇంగ్లీషువారికి రుచి చూపించేందుకు స్వయంగానూ, తన కూతురుతో కలసి తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కుమార్తె తామ్రపర్ణితో కలసి 'లిటరరీ వాయిసెస్ ఆఫ్ ఇండియా' అనే ఆన్‌లైన్ పత్రికను కొంత కాలంపాటు నడిపారు. తొంభై ఏళ్ల వయసులో 'సంతోషాబాద్ పాసెంజర్ 1947 అండ్ అదర్ స్టోరీస్' పేరిట ప్రచురించిన కథాసంపుటి కృష్ణమూర్తికి ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ఆ ఊపులో అదే ఏడాది 'ది సీసైడ్ బ్రైడ్ అండ్ అదర్ స్టోరీస్' పుస్తకాన్ని తీసుకువచ్చారు. తన 93 ఏళ్ల వయసులో తామ్రపర్ణితో కలసి రాసిన 'ది గ్రేటెస్ట్ తెలుగు స్టోరీస్ ఎవర్ టోల్డ్' శీర్షికన ప్రచురించిన పుస్తకంలో తెలుగు కథా రచయితలను ఇంగ్లీషువారికి పరిచయం చేసే ప్రయత్నం చేశారు. ఆనాటి చలం మొదలుకుని 2011 వరకూ పేరు ప్రఖ్యాతులున్న రచయితల కథలను అనువదించి, ఈ పుస్తకరూపంలో ఇంగ్లీషు పాఠకులకు అందించారు. తెలుగు కథల విశిష్టతను ఇంగ్లీషు పాఠకులకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో తాము ఈ బృహత్ కార్యానికి శ్రీకారం చుట్టామని తామ్రపర్ణి చెబుతారు.'సీసైడ్ బ్రైడ్ అండ్ అదర్ స్టోరీస్' పుస్తకంలో రాసిన వాటిలో 12 కథలు కృష్ణమూర్తి 85 ఏళ్ల వయసొచ్చాక రాసినవే. గ్లకోమా కారణంగా ఆయన కంటిచూపు మందగించింది. 20 అడుగుల దూరానికి మించి ఆయనకు చూపు ఆనదు. వృద్ధాప్యం కారణంగా వినికిడి శక్తి బాగా తగ్గిపోయింది. అయినా ఇవేమీ తన రచనా వ్యాసంగానికి ఆటంకాలు కాలేదు. అలా అనడం కంటే, శారీరక సమస్యలను తన ప్రవృత్తికి ఆటంకాలుగా ఆయన ఏనాడూ భావించలేదు. ఇప్పటికీ రోజూ మూడు గంటలసేపు రచ నా వ్యాసంగంలో మునిగి తేలే కృష్ణమూర్తి, తన నూరేళ్ల వయసులో ఆత్మకథ రాసేందుకు సంకల్పించడం మరో విశేషం. ఇదంతా ఎలా సాధ్యమవుతోందంటే ఆయన ఓ చిరునవ్వు నవ్వేస్తారు. 'వృద్ధాప్యం అనేది ప్రాణాంతకమైన రోగం కాదు. తీవ్రమైన నేరం అంతకంటే కాదు. ఇది ఒక మానసిక స్థితి.. అంతే. వృద్ధాప్యం.. సహజంగా జరిగే శారీరక ప్రక్రియ. నా దృష్టిలో నిజమైన వృద్ధులు ఎవరంటే.. ఆలోచించడం మానేసినవారే. ఆ మాటకొస్తే మరణం వృద్ధులనే కాదు, వయసులో ఉన్నవారినీ విడిచిపెట్టదు కదా. ఈ సత్యాన్ని తెలుసుకుంటే, వృద్ధాప్యాన్ని కూడా చక్కగా ఆస్వాదించవచ్చు' అని చెప్పే కృష్ణమూర్తి నేటి తరానికే కాదు, ఆనాటి తరానికి కూడా ఆదర్శప్రాయులే. బ్రేవో కృష్ణమూర్తి గారూ!

# ఉద్యోగుల నియామకాల కోసం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తమ ఉద్యోగుల నియామకాల కోసం సుప్రీంకోర్టు రిజర్వేషన్లను ప్రతిపాదించింది. ఎస్‌సి, ఎస్‌టి తరగతులకు చెందిన సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు సుప్రీంకోర్టు మొదటిసారి అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ లైబ్రేరియన్స్, జూనియర్ కోర్టు అసిస్టెంట్స్ మరియు చాంబర్ అటెండెంట్స్ రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందనున్నారు. ఈ నిర్ణయాన్ని జూన్ 24న సుప్రీంకోర్టు ఉద్యోగులందరికీ జారీ చేసిన సర్క్యులర్‌లో తెలియజేశారు. రోస్టర్ లేదా రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు/ప్రాతినిధ్యాలు లేవనెత్తినట్లయితే, వారు వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కి తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది. ప్రస్తుతం అమలులో ఉన్న సర్క్యులర్ /రోస్టర్ ప్రకారం, సుప్రీంకోర్టులో ఉద్యోగులు 15 శాతం రిజర్వేషన్లు, ఎస్‌టి ఉద్యోగులు పదోన్నతుల్లో 7.5శాతం రిజర్వేషన్ పొందనున్నారు.

# సోమవారం ఇజ్రాయిల్ బాంబు దాడికి 95 మంది పాలస్తీనియన్లు మృతి



గాజా : గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకానికి ఎంతోమంది అమాయకులు బలవుతున్నారు. ఇప్పటికే వేలాది మంది ఇజ్రాయిల్ దాడులకు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా సోమవారం గాజాలోని కేఫ్, పాఠశాల, ఆహార సరఫరా పంపిణీ కేంద్రంపై ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 95 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. గాజాలో అక్సా ఆసుపత్రిపై జరిపిన దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. నిన్న జరిగిన దాడులు వల్ల గాజా నగరానికి ఉత్తర భూభాగంలోనే ఎక్కువమంది చనిపోయారు. ఉత్తర గాజానగరంలోని సముద్రతీరంలో ఉన్న కేఫ్ అల్–బకా కెఫెటేరియాపై ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడులకు 39 మంది మృతి చెందారు. డజన్ల మంది గాయాలపాలయ్యారు. మృతుల్లో జర్నలిస్టు ఇస్మాయిల్ అబూ హతాబ్ కూడా ఉన్నారు. ఇక కేఫ్‌కి వచ్చిన మహిళలు, చిన్నారులు కూడా మృతి చెందారు. 'ఇజ్రాయిల్ మమ్మల్ని బతకనివ్వదు. కేఫ్‌లో చిన్నారుల పుట్టనరోజులు కూడా జరుగుతున్నాయి. అలాంటి సమయంలోనే ఇజ్రాయిల్ బాంబు దాడికి పాల్పడి చిన్నపిల్లల్ని కూడా హతమార్చింది' అని దాడి జరిగిన సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి యాహ్యా షరీఫ్ అన్నారు.

# 'విహారయాత్ర'కు బయలుదేరిన సూపర్ ప్రీమియం ప్రధాని



న్యూఢిల్లీ : "తరచుగా ప్రయాణించే సూపర్ ప్రీమియమ్ ప్రధాని " ఐదు దేశాల 'విహారయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. 'కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు "తరచుగా విదేశాలకు ప్రయాణించే" మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుండి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ(ఎంఇఎ) వెల్లడించింది.

# ఏపీ హైకోర్టులో వైఎస్ జగన్‌కు ఊరట!




**అమరావతి,:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్‌ను పోలీసులు విచారించకుండా.. న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు ఏజీ 2 వారాల గడువు కోరగా.. విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. దాంతో పోలీసులకు, కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటనకు వైఎస్ జగన్ వెళ్తుండగా.. వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ కారణంగానే సింగయ్య మృతి చెందాడని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ జగన్‌తో పాటు పలువురు నేతలు క్వాష్ పిటిషన్లు వేశారు. వాటన్నింటిని హైకోర్టు విచారణ జరుపుతోంది. ఈరోజు కేసు విచారణపై తదుపరి చర్యలు నిలిపి వేస్తూ ఏపీ హైకోర్టు స్టే విధించింది. కేసు విచారణలో పురోగతి ఏం ఉందని న్యాయమూర్తి ఏజీని ప్రశ్నించింది.

# ప్రాజెక్టులతో పర్యావ'రణం'



విభిన్న సంస్కృతులు, కీలక పర్యావరణ వ్యవస్థలతో జీవవైవిధ్య హాట్ స్పాట్ ఈశాన్య భారతం. వనరుల దోపిడీకి నెలవుగా మారింది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపదను ఉపయోగించుకునే యత్నాలు చేస్తున్నాయి. అసోంలోని గౌహతి సమీపంలో సోనాపూర్‌లో జరిగిన రెండో జియాలజీ, మైనింగ్ శాఖ మంత్రుల సమావేశంలో ఇదే అంశం ప్రధాన చర్చనీయాంశం అయింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్‌ఐ) 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఖనిజ సంపన్న భూమిని గుర్తించింది. దీనివల్ల దాదాపు 3 వేల విభిన్న గనులు ఉపయోగంలోకి వస్తాయి. అదే సమయంలో సిక్కింలోని తీస్తా, అరుణాచల్ ప్రదేశ్ లోని సియాంగ్ వంటి నదులపై భారీ ఎత్తున డామ్‌లు, జలవిద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేందుకు పెద్ద ఇంధన కంపెనీలు, ప్రభుత్వ రంగంలోని నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌ఇఇపిసిఒ) వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వాలు చొరవతో ఆర్థికాభివృద్ధికి హామీ ఇస్తున్నా, తీవ్రమైన పర్యావరణ, సామాజిక ముప్పు పొంచి ఉంది. ఈశాన్య భారతం పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పాదకత, టూరిజం, మొత్తం సుస్థిరతకు ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయి. పరిఢవిల్లుతున్న ఖనిజాలు, వాగ్దానాలు, ప్రమాదాలు ఈశాన్య ప్రాంతంలో సున్నపురాయి, బొగ్గు, చమురు వంటి ముఖ్యమైన ఖనిజ సంపద ఉంది. మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వాలు, చమురు అన్వేషణ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యు)లో ప్రయత్నిస్తున్నాయని కేంద్ర గనుల శాఖమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జిఎస్‌ఐ సాగిస్తున్న పరిశోధనలు ఈ ప్రాంతాన్ని మైనింగ్ హబ్‌గా మారుస్తుందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు అన్నారు. అసోంలోని దిమా హసావో జిల్లాలోని ఉమ్రాంగ్సో ప్రాంతంలో ఏడు సున్నపురాయి బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. ఇప్పటికే ఐదు బ్లాక్‌ల వేలం పూర్తయింది. మిగిలిన రెండు బ్లాక్‌లను 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలం నాటినుంచి ఈశాన్య భారతంలో వనరుల దోపిడీ సాగుతోంది. అప్పట్లోనే చమురు అన్వేషణ, వనరుల వెలికితీత సాగింది. భారతదేశం చమురు, ఖనిజ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతున్నప్పటికీ స్థానిక ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడడం లేదు. అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు ఈ ఖనిజ సంపదవల్ల వస్తున్న సంపద, ఆదాయం తక్కువ. ఈ ప్రాంతంలో మైనింగ్‌ను క్రమబద్ధీకరించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టం అవుతోంది. పర్యావరణ వ్యవస్థ కూడా క్షీణిస్తోంది. అసోంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో ర్యాట్ –హోల్ బొగ్గు తవ్వకాలవల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రాణ నష్టం అందుకు ఉదాహరణ. చెట్ల నరికివేత, అటవీ నిర్మూలన, కొండలు యథేచ్ఛగా తవ్వివేయడం, చిత్తడి నేలల నాశనం కారణంగా ఈ ప్రాంతంలో తరచు కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోంది. పెద్ద ఎత్తున మైనింగ్ వల్ల పర్యావరణానికి, ఈ ప్రాంత సుస్థిరతకు ప్రమాదకరంగా పరిణమించేలా ఉంది. ఒకపక్క ఖనిజాల తవ్వకం, మరో పక్క జలవిద్యుత్ ఈశాన్య ప్రాంతం బిజీగా చేసింది. సిక్కింలోని తీస్తా, అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదులపై పెద్ద ఆనకట్టలను నిర్మిస్తున్నారు. పెద్ద ఇంధన కంపనీలు, ప్రభుత్వ రంగ ఎన్‌ఇఇపిసిఒ ఈ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి. వాటిలో 2,000 మెగావాట్ల సుబన్సరి దిగువ జలవిద్యుత్ ప్రాజెక్టు, సియాంగ్ ఎగువన బహుళార్ధ సాధక ప్రాజెక్టు ఉన్నాయి. 520 మెగావాట్ల తీస్తా స్టేజ్ 5 ప్రాజెక్టు ప్రతిపాదనను ఈ మధ్య రద్దు చేశారు. ఈ ప్రాంతంలోని నదులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇంధనం, ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు చేశారు. కానీ, ఇవి పర్యావరణానికి గణనీయంగా ముప్పుగా మారాయి. సామాజికంగా చాలా నష్టాన్ని తెస్తాయి. ఆనకట్టల నిర్మాణం నదీప్రాంత పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుంది. అడవులు, వ్యవసాయ భూములను ముంచెత్తుతాయి. స్థానిక ప్రజలు స్థానభ్రంశం పొందుతారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ నది అక్కడి ఆదివాసులు, గిరిజన తెగలకు జీవనాడి. ప్రతిపాదనలో ఉన్న మెగా ఆనకట్టలవల్ల ముప్పును ఎదుర్కొంటున్నారు. ఆనకట్టలు నీటి ప్రవాహాన్ని మార్చగలవు జీవవైవిధ్యాన్నీ నాశనం చేయగలవు. ఇప్పటికే భూకంపాలకు గురయ్యే ప్రాంతంలో భూకంప ప్రమాదాలను మరింత పెంచుతాయి. సిక్కింలోని తీస్తా నది ఒకప్పుడు సహజమైన నీటి వనరు. దానిపైన భారీ ప్రాజెక్టులు వచ్చాయి. తీస్తా స్టేజ్ 3, 4 వంటి ప్రాజెక్టులవల్ల నదీ గర్భం క్షీణించింది ప్రవాహ వేగం తగ్గింది. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలను పెంచేందుకు తోడ్పడింది. 2013లో సిక్కింలోని తీస్తా డ్యామ్ తెగిపోవడంతో వరదలు సంభవించి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటన ఈ ప్రాంతం ఇలాంటి ప్రాజెక్టులకు ఎంత దుర్బలంగా ఉంటుందో తెలుపుతోంది. ఎన్‌ఇఇపిసిఒ ప్రమేయం, రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ చర్యల కన్నా పవర్ ఉత్పత్తికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రాజెక్టుల ప్లానింగ్ లోపాలవల్ల ఆనకట్టల దిగువ వరదలకు, నేలకోత మత్స్య సంపద నష్టానికి దారితీస్తున్నాయి. ప్రజల వ్యవసాయం, జీవనోపాధిపైన ప్రభావం చూపాయి. తీస్తా వంటి నదులపై బహుళ ఆనకట్టల కారణంగా సిక్కింలో కీలకమైన పర్యావరణాన్ని దెబ్బతీసింది. ప్రాజెక్టులతో సుందరమైన ప్రకృతి దృశ్యాలు కనుమరుగయ్యాయి. కార్పొరేట్ దిగ్గజాల మద్దతుతో బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు ప్రాజెక్టుల మంజూరుపైనే తప్ప స్థానిక ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణను పట్టించుకోవడం లేదని, లాభాలు, జాతీయ ఇంధన లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని పర్యావరణ నిపుణులు వాదిస్తున్నారు. ఈశాన్యంలోని కొండ ప్రాంతాలు, భూకంపాలుకు నెలవు. ఇక్కడి దట్టమైన అటవీప్రాంతం కీలకమైనది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలలో కొండచరియలు విరిగి పడే ముప్పు ఉంది. మైనింగ్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకోసం అటవీ నిర్మూలన, కొండలను తవ్వివేయడం వల్ల, చిత్తడి నేలలను చదునుచేయడం వల్ల పర్యావరణ సమస్య మరింత హెచ్చుతుంది. ఆనకట్టల వల్ల నదీ తీరాలు మార్పునకు లోనై, ఆకస్మికంగా ప్రవాహాలు పెరిగే ప్రమాదం మరింత హెచ్చుతుంది. వీటి వల్ల కొండచరియలు విరిగిపడడం, వరదలకు దారితీస్తుంది. వరద నియంత్రణ, జీవవైరుధ్యానికి కీలకమైన ఈ ప్రాంతంలో భూములు ఆక్రణలకు గురవుతాయి. ఫలితంగా పర్యావరణ ప్రమాదాలు హెచ్చుతాయి. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఈశాన్య ప్రాంత ఖనిజ, జలవిద్యుత్ సామర్థ్యం ఆర్థిక వృద్ధిని నడిపించగలదు. మైనింగ్, ఆనకట్టల నిర్మాణాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు కఠినమైన నిబంధనలు అనుసరించడం, పర్యావరణ ప్రభావం అంచనా సమాజ ప్రమేయం చాలా అవసరం. మైనింగ్ విషయంలో శాస్త్రీయ పద్ధతులనే అనుసరించాలి. ర్యాట్ హోల్ మైనింగ్ కార్యకలాపాలను నిషేధించాలి. ఆనకట్టలు ప్రాజెక్టులు పర్యావరణానికి అంతరాయాన్ని తగ్గించడానికి, చిన్న, నదీ ప్రవాహాల వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు స్థానిక వనరుల వల్ల నేరుగా ప్రయోజనం పొందేలా చూడాలి. పర్యాటకం, సేంద్రీయ వ్యవసాయం, పునర్వినియోగ ఇంధన ప్రత్యామ్నాయాలు, సౌరశక్తి, సూక్ష్మ- జలవిద్యుత్ ప్రాజెక్టులువంటి పెట్టుబడి పెట్టాలి. ఈ ప్రాంతంలోని చిత్తడి నేలలు, అడవులు, నదులను సంరక్షించడం, పర్యావరణ పరంగానే కాక ఆర్థిక అవసరం కాదు. దీనివల్ల వ్యవసాయం, టూరిజం, సాంస్కృతిక వారసత్వానికి మద్దతు లభిస్తుంది. ఈశాన్య ప్రాంతం ఒక కీలక దశలో ఉంది. ఈ ప్రాంతంలో ఖనిజసంపద, జలవిద్యుత్ సామర్థ్యం అభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. కానీ, మైనింగ్, మెగా– డ్యామ్‌ల ద్వారా జరుగుతున్న దోపిడీ ప్రస్తుత పరిణాలు ఈశాన్య ప్రాంతాన్ని పర్యావరణపరంగా, సామాజిక పరంగా విపత్తు ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉంది. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు, బడా ఇంధన సంస్థలతో కలిసి చమురు వెలికితీత, మైనింగ్‌పరమైన వివాదాల వంటి గత తప్పులనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. స్వల్పకాలిక లాభాల కంటే, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్ ఆర్థిక ఆకాంక్షలను సమతుల్యంచేయడం, దాని పర్యావరణ సాంస్కృతిక ప్రత్యేకతను కాపాడుకోవడంపై ఆధారపడి ఉంది. బాధ్యతాయుతమైన పాలన సమగ్ర అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతం పురోగతికి నమూనాగా ఉద్భవించగలదు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ అసమ్మతి!



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది. డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# నష్టాల మామిడి



ధాన్యం, మిర్చి, పొగాకు, అరటి, కోకో, పామాయిల్, కాఫీ, జీడి తాజాగా మామిడి రైతులూ ఆ వరుసలో చేరిపోయారు. పండించిన మామిడి కాయలకు కనీస ధర లేక ఎక్కడ అమ్ముకోవాలో తెలీక ప్రభుత్వ భరోసా కరువై గగ్గోలు పెడుతున్నారు. కన్నబిడ్డల్లా తమ చేతులతో పెంచుకున్న తోటలను నరికేస్తున్న దైన్యం మామిడి రైతులది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటువంటి విపత్కర దృశ్యాలు సాగు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మామిడిని పండ్లల్లో రారాజుగా పిలుస్తారు. అటువంటి మామిడిని సాగు చేసిన రైతు పుట్టెడు కష్టాల్లో కూరుకుపోవడం ఘోర వైపరీత్యం. ఎప్పటి నుంచో చిత్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి. తోతాపురి రకం విస్తారంగా సాగవుతుంది. ఎరువులు, పురుగు మందులు, కోత, రవాణా అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రైతు తక్కువలో తక్కువ పాతిక ముప్పై వేల ఖర్చు వస్తుంది. ఎకరాకు కనీస దిగుబడి పది టన్నులు. కాగా రైతుకు కిలో రూ.3 కూడా రావట్లేదు. చాలా వరకు ఒకటి రెండు రూపాయలకే కొంటున్నారు. ఇంతలా ధర పతనమైన పక్షంలో రైతుకు కన్నీరు తప్ప మరేం మిగులుతుంది? ఆ ఆక్రందనలో పుట్టిందే చెట్ల నరికివేత గోస! రైతుల ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి గుజ్జు ఫ్యాక్టరీలు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని, సర్కారు రాయితీ కలుపుకుంటే 12 అవుతుందని లెక్కలు చెప్పింది. సర్కార్ చెప్పిన ధరకు కొనే నాధుడు లేడు. తమ ధర తమదేనని ఫ్యాక్టరీలు మొరాయిస్తున్నాయి. తమ వద్ద గుజ్జు నిల్వలు పేరుకుపోయాయని పొగాకు కంపెనీలకుమల్లే వల్లె వేస్తున్నాయి. ఫ్యాక్టరీల వద్దకు రైతులు తీసుకొచ్చిన లోడ్‌లను రోజుల పర్యంతం అన్‌లోడ్ చేయకుండా నిలిపేస్తున్నాయి. లేదంటే తిప్పి పంపుతున్నాయి. కోసిన కాయలు చెడిపోతుండటంతో రైతుల ఆందోళన అధికమవుతోంది. మరోవైపు మండీలలోనూ ధర తక్కువగా ఉంది. గుజ్జు ఫ్యాక్టరీలకు తోలితే ప్రభుత్వ సబ్సిడీ అయినా వస్తుందని రైతులు అనివార్యంగా ఫ్యాక్టరీలను ఆశ్రయిస్తుండగా ఈ అవకాశాన్ని అవి తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నాయి. పల్ప్ పరిశ్రమలు మద్దతు ధర అమలు చేయకపోయినా, రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నా ప్రభుత్వానిది చోద్యమే. చిత్తూరు జిల్లాలో అతిపెద్ద జ్యూస్ ఫ్యాక్టరీ అధికార టిడిపికి చెందిన ముఖ్య నాయకుడిదేనన్నది బహిరంగ రహస్యం. ఆ ఫ్యాక్టరీ చేత కనీస మద్దతు ధర అమలు చేయిస్తే తతిమ్మా సంస్థలూ సర్దుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకాలో మామిడి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పల్ప్ సంస్థలపై చర్యలకు సిద్ధం కావడంలేదు. రాష్ట్రంలో మామిడి పంట 12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. తోతాపురి సాగు ఎక్కువ కాగా చిత్తూరులోనే గరిష్టంగా ఆ రకం సాగవుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. సీజన్‌లో ధరలు తగ్గకుండా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. ఎప్పటికో కూసింత సబ్సిడీ ఇస్తామని, కనీస ధర ప్రకటించి, దాని అమలును పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం. మామిడి గుజ్జు దేశీయ వినియోగంతో పాటు విదేశాలకూ ఎగుమతవుతుంది. ఆ విధంగా ఫ్యాక్టరీలు లాభాలు పోగేసుకుంటాయి. రైతుల దగ్గరకొచ్చేసరికి ధర తగ్గిస్తున్నాయి. రాష్ట్రంలో టెక్నాలజీతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం 'విజన్ 2047'ను ఆవిష్కరించింది. ధాన్యం వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే తోటలు పెంచమంటోంది. గ్రోత్ ఇంజన్ పంటలుగా పేర్కొన్న పామాయిల్, కోకో వంటి పంటలకు ధర కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. ఐ.టి, ఎ.ఐ, విజిలెన్స్ ఏమయ్యాయో తెలీదు. మామిడి రైతుకు తాను ప్రకటించిన కనీస ధర కిలో రూ.12 దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే మామిడి రైతుల ఆత్మహత్యలనూ రాష్ట్రం చూడాల్సి వస్తుంది. పొగాకు, పసుపు, మిర్చికి మల్లే మామిడికీ బోర్డు నెలకొల్పి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్ సహేతుకమైనది. దానిపై ప్రభుత్వం ఆలోచించాలి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 02 - జూలై - 2025

# నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా?



స్టార్ కిడ్స్ ఇప్పుడు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సినీపరిశ్రమల్లో మారిన పరిస్థితులు వారసులకు అనుకూలంగా లేవు. కేవలం స్టార్ల పిల్లలను మాత్రమే ఆదరించే పరిస్థితులు లేనే లేవు. ప్రతిభ ఉంటే ఇన్ సైడర్ ఔట్ సైడర్ అనే తేడా ఏం లేదు. ఫుల్ మీల్స్ పక్కాగా అందించే ఏ ఆర్టిస్టుకైనా ఇప్పుడు పెద్ద తెర- చిన్న తెర అవకాశాలకు కొదవేమీ లేదు. చాలామంది ఔట్ సైడర్స్ ఇప్పుడు ఇండస్ట్రీని ఏలుతున్నారు. అయినా నటవారసులు వస్తున్నారు! అంటే అంతో ఇంతో క్రేజ్ ఉంటుంది. కానీ ఇటీవల నటవారసులు ఎవరూ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేక చతికిలబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇంతకుముందు నాదనియాన్ చిత్రంతో బాలీవుడ్ కి పరిచయం అయిన బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ తన తొలి చిత్రంతో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. అతడి లుక్స్ బావున్నా నటన, అభినయం, డైలాగ్ డెలివరీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అతడు కనీస మాత్రంగా కూడా నటించలేకపోయాడని, తండ్రితో పోలిస్తే పూర్ క్వాలిటీస్ తో నిరాశపరిచాడని విమర్శించారు. అయినా ఇబ్రహీంకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. మొదటి ప్రయత్నం ఫ్లాపైనా వరుసగా రెండు మూడు చిత్రాల్లో నటించేస్తున్నాడు. ఇప్పుడు అతడు మేటి కథానాయిక రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీతో కలిసి ఓ రొమాంటిక్ చిత్రంలో నటించనున్నాడు. రాషా ఇప్పటికే అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ డెబ్యూ ఇచ్చిన ఆజాద్ చిత్రంలో కథానాయికగా నటించింది. యంగ్ బ్యూటీ నటన, డ్యాన్సులకు యూత్ ఫిదా అయిపోయారు. రాషా అందచందాలు ఇండస్ట్రీలో షివరింగ్ పుట్టిస్తున్నాయి. ఆజాద్ ఫ్లాపైనా రాషాకు మాత్రం గుర్తింపు దక్కింది. ఇక అజయ్ దేవగన్ మేనల్లుడికి కూడా అంతగా గుర్తింపు దక్కలేదు. అందుకే ఇప్పుడు ఫ్లాప్ స్టార్ కిడ్ ఇబ్రహీం సరసన రాషా తడాని నటిస్తోంది అనగానే సర్వత్రా వ్యతిరేకత నెలకొంది. అయితే రాషా కారణంగా ఇబ్రహీంకి హిట్టొస్తుందని కొందరు జోశ్యం చెబుతున్నారు. సాధ్యమైనంత తొందర్లోనే రాషా తడానీ టాలీవుడ్ లో కూడా అడుగుపెడుతుందని అంతా భావిస్తున్నారు. రొమాంటిక్ కామెడీతో తెరకు పరిచయమైన ఇబ్రహీం సర్జమీన్, డిలర్ లాంటి చిత్రాలలో సీరియస్ పాత్రలలో కనిపిస్తాడు. తదుపరి రాషా తడానీతో కలిసి పూర్తి రొమాంటిక్ డ్రామాలో కనిపిస్తాడని సమాచారం. ప్రస్తుతం ఇబ్రహీం- రాషా తడానీ తమ చిత్రం కోసం వర్క్‌షాప్‌లకు అటెండవుతున్నారు. నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా లేదా? అన్నది వేచి చూడాలి.




# సన్నీలియోన్ మెరుపులు ఉరుములు



మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ - ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. -సన్నీ కిల్లింగ్ ఎగైన్- అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం - తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీ లియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది. ఇప్పటికే సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీకయ్యాయి. సైనిక దుస్తులు ధరించి, ఆయుధం పట్టుకుని వార్ జోన్‌లో తీవ్ర పరిస్థితుల్లో సన్నీ కనిపిస్తోంది. సన్నీ చివరిసారిగా ఎంటీవీ స్ప్లిట్స్‌విల్లా ఎక్స్5 హోస్ట్‌గాను కనిపించింది. తదుపరి నెట్‌ఫ్లిక్స్ ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతోందని, పలు దక్షిణాది చిత్రాల్లో నటించనుందని కూడా తెలుస్తోంది.

# ‘తమ్ముడు’ రిలీజ్ ట్రైలర్.. ఎలా ఉందంటే?




టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. ఇప్పుడు తమ్ముడు మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్ అయిన నితిన్.. ఇప్పుడు ఆయన బ్లాక్ బస్టర్ హిట్ మూవీ టైటిల్ తోనే సందడి చేయనున్నారు. అక్క-తమ్ముడు సెంటిమెంట్ స్టోరీతో థియేటర్స్ లోకి రానున్నారు. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న తమ్ముడు సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. నితిన్ సరసన కాంతార ఫేమ్ సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సీనియర్ నటి లయ కీలక పాత్ర పోషిస్తున్నారు. సౌరభ్ సచ్ దేవా, స్వాసిక, హరితేజ, చమ్మక్ చంద్ర తదితరులు ఇతర పాత్రల్లో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న తమ్ముడు మేకర్స్.. జూలై 4న సినిమాను వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అందుకు గాను ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. అందులో భాగంగా ఇప్పుడు మరో ట్రైలర్ ను తీసుకొచ్చారు. రిలీజ్ ట్రైలర్ పేరుతో గ్లింప్స్ ను విడుదల చేశారు. “మా అమ్మ చనిపోయింది.. అమ్మ అయినా నాన్న అయినా అన్నీ అక్కే..” అంటూ నితిన్ చెబుతున్న బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. చిన్నప్పుడు నితిన్ ను ఆడిస్తున్నట్లు లయ కనిపించారు. ఆ తర్వాత తమ్ముడు అనిపించుకోలేవ్ అంటూ దూరంగా వెళ్తున్నట్లు చూపించారు. అనంతరం మొత్తం చిన్న చిన్న సీన్స్ ను చూపించిన మేకర్స్.. స్టోరీని రివీల్ చేశారు. అదే సమయంలో నితిన్.. తన అక్కకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని ప్రామిస్ చేస్తారు. అక్కడి నుంచి ట్రైలర్ యాక్షన్ మోడ్ లోకి వెళ్ళిపోయింది. వేరే లెవెల్ లో యాక్షన్ సీన్స్ లో నితిన్ నటించినట్లు ఉన్నారు. ఆ తర్వాత ఓ ప్రాంతాన్ని మంటబెట్టినట్లు చూపించారు మేకర్స్. చివర్లో నితిన్.. వాడు ఒప్పుకున్నా తాను ఒప్పుకోను అంటూ చెప్పిన డైలాగ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. మొత్తానికి రిలీజ్ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. మెయిన్ గా ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉందనే చెప్పాలి. నితిన్ మరోసారి సెటిల్డ్ గా నటించారు. యాక్షన్ సీన్స్ లో అదరగొట్టారు. లయ గట్టి రీఎంట్రీ ఇస్తున్నట్లు ఉన్నారు. దిల్ రాజు ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. వేణు శ్రీరామ్ మార్క్ కనిపించింది. అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. మరి సినిమా ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# రాబోయే సినిమాలైనా కిక్కిచ్చేనా..?




ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. : తెలుగు చిత్రసీమలో ఈ ఏడాది మొదటి ఆరు నెలలు బాక్సాఫీస్ వద్ద అంతగా కలెక్షన్స్ ఏమి రాలేదు. కొన్ని మాత్రమే ఓ మోస్తరుగా మంచి కలెక్షన్స్ అందుకోగా డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబ్యూటర్స్ వివాదాలతో ఇండస్ట్రీలో ఊహించని సమస్యలు ఎదురయ్యాయి. ఇక కొన్ని అంచనాలు మించి ఆకట్టుకున్నా చాలా సినిమాలు నిరాశనే మిగిల్చాయి. పెద్ద సినిమాలెక్కడ? ఫెస్టివల్ సీజన్ అసలు ఏమీ తీసుకురాలేదన్న చర్చ నడిచింది. కానీ ఇప్పుడు టాలీవుడ్ ఫుల్ ఫోకస్ మొత్తం రెండో భాగంపైనే ఉంది. ఎందుకంటే నిజమైన బాక్సాఫీస్ గేమ్ ఇప్పుడు మొదలుకానుంది. జనవరిలో సంక్రాంతికి వస్తున్నాం డాకు మహారాజ్ సినిమాలు మంచి వసూళ్లు సాధించాయి. ఫిబ్రవరిలో మాత్రం తండేల్ ఒక్కటే నిలిచింది. మార్చిలో కోర్ట్ మరియు మ్యాడ్ స్క్వేర్ ఆకట్టుకున్నా.. మిగతా సినిమాలన్నీ ఆవిరయ్యాయి. ఏప్రిల్‌లో హిట్ ఏదీ లేదు. మే నెలలో హిట్ 3: ది థర్డ్ కేస్, సింగిల్ సినిమాలు ఓ మోస్తరుగా నిలిచాయి. జూన్‌లో మాత్రం కుబేర కన్నప్ప సినిమాలు ఓ రేంజ్‌లో కలెక్షన్ల దూకుడు చూపించాయి. అయితే ఫస్ట్ హాఫ్‌లో పెద్ద సినిమాలు తక్కువగా ఉండడం గమనార్హం. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న భారీ సినిమాలు ఒక్కటి కూడా గత ఆరు నెలల్లో రాలేదు. ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే భారీ స్టార్లతో రూపొందుతున్న పలు పాన్ ఇండియా చిత్రాలు జూలై నుంచి విడుదలకు సిద్ధమవుతున్నాయి. హరి హర వీర మల్లు సినిమాను జూలై 24న రిలీజ్ చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ మూవీ జూలైలో విడుదల చేయాలన్న ఉద్దేశంతో ఉండగా.. ఇప్పుడు అది ఆగస్టుకు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, నితిన్ - వేణు శ్రీరామ్ కాంబినేషన్‌లో వస్తున్న తమ్ముడు సినిమా జూలై 4న విడుదల కానుంది. ఈ సినిమాలతో పాటు.. ఓజి, అఖండ 2, మిరాయ్, విశ్వంభర, ద రాజా సాబ్ లాంటి భారీ చిత్రాలు కూడా రెండో భాగంలో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో కొన్ని చారిత్రక అంశాలతో, మరికొన్ని పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్లుగా ఉండడం విశేషం. ప్రేక్షకులు ఇప్పటికే ఈ సినిమాలపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. పోస్టర్లు, టీజర్లు కూడా హైప్‌ను పెంచుతున్నాయి. ఇక మొత్తంగా చూస్తే.. టాలీవుడ్‌కు 2025లో నిజమైన పరీక్ష ఇప్పుడు మొదలవుతోంది. మొదటి ఆరు నెలలు నిదానంగా సాగినా.. రెండో భాగం దూసుకెళ్తుందని ఆశిస్తున్నారు. వాస్తవానికి ఇండస్ట్రీ ఉత్సాహంగా ఉండాలంటే.. ఒక్కటి కాదు, వరుస విజయాలు అవసరం. అందుకు అవసరమైన కంటెంట్ ఈ రెండో భాగంలో కనిపిస్తోంది. మరి ఈసారి టాలీవుడ్ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలి.

# పొట్టి గౌనులో స్టార్ కిడ్



ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా కూడా నటిగా ఆమెకు పాజిటివ్ రెస్పాన్స్‌ను తెచ్చి పెట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు నటిగా మంచి ప్రతిభ కనబర్చడంతో పాటు, స్టార్ కిడ్ కావడం వల్ల వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తండ్రి సైఫ్ అలీ ఖాన్ వారసత్వంను పునికి పుచ్చుకున్న సారా అలీ ఖాన్ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను ఇండస్ట్రీలో సొంతం చేసుకుంది. ఎంట్రీకి వారసత్వం ఉపయోగపడ్డా, కెరీర్‌లో ముందుకు సాగడానికి మాత్రం సారా చాలా కష్టపడుతుంది. ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకోవడం కోసం తన బరువును చాలా తగ్గించుకుంది. సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.





ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది. కొలంబియా యూనివర్శిసిటీ నుంచి పట్టా పొందిన సారా అలీ ఖాన్ 2018లో యాక్టింగ్ కెరీర్‌ను మొదలు పెట్టింది. తండ్రి ఇండస్ట్రీలో ఉండటంతో పాటు ఆమె తల్లి అమృతా సింగ్ సైతం ఇండస్ట్రీకి సంబంధం ఉన్న వ్యక్తి కావడంతో ఎంట్రీ ఈజీగానే లభించింది. సింబా సినిమాలో ఈమె చేసిన కమర్షియల్ పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. సూపర్ హిట్ సినిమాలతో పాటు అట్టర్ ఫ్లాప్ సినిమాలు కూడా ఈమె ఖాతాలో ఉన్నాయి. వాటన్నింటిని బ్యాలన్స్ చేస్తూ ఈ అమ్మడు కెరీర్‌లో ముందుకు సాగుతుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న సారా అలీఖాన్ బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు సంపాదించింది. సౌత్‌లోనూ ఈమె నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు. అది ఎప్పుడు సాధ్యం అవుతుందో చూడాలి.

# ఢిల్లీకి తంగంతో వెళ్లనున్న ‘పెద్ది’

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ‘పెద్ది’ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌తో సాగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌కి కదా సినిమాను విడుదల చేసేది అని తాపీగా బుచ్చిబాబు షూటింగ్ చేయడం లేదు. చాలా స్పీడ్‌గా సినిమాను పూర్తి చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్‌ను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి అయింది. మరో వైపు భారీ యాక్షన్ ఎపిసోడ్స్, పాటల చిత్రీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే అక్టోబర్ లేదా నవంబర్ వరకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. త్వరలో మరో షెడ్యూల్‌కి బుచ్చిబాబు ప్లాన్ చేశాడని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ‘పెద్ది’ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను జులై 12 నుంచి ఢిల్లీలో ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అక్కడికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ దాదాపు వారం నుంచి పది రోజుల పాటు షూటింగ్ ఉండనుందట. రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై రొమాంటిక్ సీన్స్ షూటింగ్ జరపనున్నారని తెలుస్తోంది. అతి త్వరలోనే పెద్ది సినిమా నుంచి కీలక అప్‌డేట్ రాబోతుంది. అందులో రామ్



చరణ్, జాన్వీ కపూర్‌లు ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. మొత్తానికి ఢిల్లీ షెడ్యూల్‌లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల కాంబో రొమాంటిక్ సీన్‌లు షూట్ చేసిన తర్వాత ఒక పాట చిత్రీకరణ కూడా ఉండబోతుందట. ఎన్టీఆర్‌తో కలిసి దేవర సినిమాలో నటించిన జాన్వీ కపూర్ ఆ వెంటనే రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. దేవర సినిమాలో తంగం పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అయింది. ఆ సినిమాలో నటనకు పెద్దగా స్కోప్ దక్కలేదు. కేవలం గ్లామర్ షో కి మాత్రమే జాన్వీ కపూర్ పరిమితం అయింది. కానీ పెద్ది సినిమాలో అలా ఉండదని తెలుస్తోంది. కచ్చితంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాలో జాన్వీ కపూర్ పాత్రకు సరైన వెయిట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తన గత చిత్రం ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు ఉన్న ప్రాముఖ్యత ఏంటో తెలిసిందే. అందుకే ఈ సినిమాలోనూ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మెగా కాంపౌండ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం పెద్ది సినిమా షూటింగ్ ఢిల్లీ షెడ్యూల్ తర్వాత మరో రెండు షెడ్యూల్స్‌లో పూర్తి చేయనున్నట్లు సమాచారం అందుతోంది. సినిమాలో రామ్ చరణ్ క్రీడాకారుడిగా కనిపించ బోతున్నాడు. సాధారణంగా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ మూవీ అంటే ఒకే గేమ్ ఉంటుంది. కానీ ఈ సినిమాలో చాలాగేమ్స్‌ను ప్రేక్షకులు చూడబోతు న్నారు. భారీ పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆయన క్యాన్సర్‌ను జయించి ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాడు. మరోషెడ్యూల్‌లోనూఆయన నటించే అవకాశాలు ఉన్నాయి.ఏఆర్ రెహమాన్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధానఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# మెగా ‘విశ్వంభర’ లో నాగిని ఏం చేయబోతుంది?



కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ‘విశ్వంభర’ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం 2025 సంక్రాంతికి రావాల్సింది. ఆ సంక్రాంతి పోయి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు విశ్వంభర వచ్చేది ఎప్పుడు అనే క్లారిటీ లేదు. ఒకానొక సమయంలో విశ్వంభర సినిమా గురించి మాట్లాడుకోవడం కూడా మానేశారు. సినిమా ఔట్ పుట్ విషయంలో అసంతృప్తిగా ఉన్న కారణంగా వీఎఫ్‌ఎక్స్ వర్క్ విషయంలో ఎక్కువ సమయం తీసుకోవాలని నిర్ణయించారు. అందుకే నెలల తరబడి విశ్వంభర వాయిదా వేస్తూ వస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఫైనల్ షెడ్యూల్ సైతం పూర్తి చేయాల్సి ఉందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం షూటింగ్ చివరి షెడ్యూల్‌కి ఏర్పాట్లు చేస్తున్నారు. వీఎఫ్‌ఎక్స్ వర్క్ ఒక వైపు జరుగుతూ ఉంటే మరో వైపు షూటింగ్ ఫినిష్ చేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌ను ఈ చివరి షెడ్యూల్‌లో షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలాను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరిగింది. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఊర్వశి రౌతేలా కాకుండా బాలీవుడ్ మరో బ్యూటీ మౌని రాయ్‌ను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి తీసుకోవాలని నిర్ణయించారని తెలుస్తోంది. మౌని రాయ్ టాలీవుడ్‌లో ఈ ఐటెం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించకున్నా బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితురాలు. హిందీలో సూపర్ హిట్ అయిన పలు సీరియల్స్‌లో మౌని రాయ్ నటించింది. ప్రధానంగా నాగినిగా మౌని రాయ్ ఉత్తర భారతంతో పాటు దక్షిణ భారతంలోనూ ఫేమస్ అయింది. ఆ మధ్య బ్రహ్మాస్త్ర సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. ఇలా మౌని రాయ్ సినిమాలు, సీరియల్స్‌తో పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ కచ్చితంగా విశ్వంభర సినిమాకు హెల్ప్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ మధ్య కాలంలో విశ్వంభర ఐటెం సాంగ్ గురించి ప్రముఖంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఒక ప్రత్యేక ట్యూన్‌ను రెడీ చేయించారని, ఇతర పాటలతో పోల్చితే ఈ ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా ఉంటుందని అంటున్నారు. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష హీరోయిన్‌గా నటించగా, హీరో సిస్టర్స్ పాత్రలో ఐదు.. ఆరు మంది హీరోయిన్స్ నటించారని తెలుస్తోంది. సినిమాలో భారీ తారాగణం ఉండబోతుంది. అంతే కాకుండా ఈ సినిమా భారీ సోషియో ఫాంటసీ సినిమాగా ప్రచారం చేస్తున్నారు.



చిరంజీవి చాలా ఏళ్ల తర్వాత చేసిన సోషియో ఫాంటసీ సినిమా కావడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. విశ్వంభర కొత్త విడుదల తేదీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2026 సంక్రాంతికి చిరు-అనిల్ రావిపూడి సినిమా విడుదల కాబోతుంది. కనుక ఈ లోపు విశ్వంభర విడుదల చేయాలి, అది సాధ్యం కాకుంటే 2026 సమ్మర్ వరకు విశ్వంభర వెయిట్ చేయాల్సిందే.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499